12.6.57

ప్రకటన

శ్రేయోర్థ బొంబాయి "దస్తూర్" వారు విద్యార్థులకు, కాలేజీ విద్యార్థులకు ఉపాధ్యాయులకు, క్లీడర్లకు, మెకానిక్ వారికి సెంట్రల్ రైల్వే ఉద్యోగులకు చక్కారము మొదలైన నేత్ర రోగముల చికిత్సలో సరియైన సులోచనములకు ప్రత్యేక కన్సెషను ఇప్పుడు ఇస్తున్నారు.

గమనిక - సులోచనములకు ఆర్డరుఇచ్చిన వారికి పరీక్షారుసుం లేదు

"దస్తూర్" ఆప్టిక్ మిక్ రిఫ్రాక్షన్ క్లినిక్

87-డి సరోజినీదేవిరోడ్, సికింద్రాబాదు ఫోన్ 6130.

సంపుటము 11, సంచిక 154 Regd No. C 1354 1956-57

గోలకొండపత్రిక

దాబాదు, బుధవారం 2-6-57 సంపాదకుడు: ఎస్. సరోత్తమరెడ్డి ఎం. ఏ 4 పేజీలు 7 నయా పైసలు

100610

కమ్యూనిస్టు మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవపు ఖర్చు

త్రివేండ్రం జూన్ 11 [illegible] లో ప్రస్తుత కమ్యూనిస్టు మంత్రి వర్గ ప్రమాణస్వీకారోత్సవానికి గు 4393లు ఖర్చయినట్లు కేరళ అసెంబ్లీలో ఒక సభ్యుని ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ తెలియజేశారు 1953 1954లో మంత్రి పదాలు రాజప్రముఖ్ అధ్యక్షతన ప్రమాణాన్ని స్వీకరించినందువల్ల [illegible] ఖర్చు కాలేదట కనుక ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం పెద్దగా ప్రభుత్వమే నిర్ణయించినందున అది ప్రభుత్వ నిర్ణయమైనందున ప్రశ్నించేహక్కు ఏర్పడలేదని కూడా శ్రీ నంబూద్రిపాద్ అన్నారు ఇలా అనవసరపు ఖర్చు అనుకోవడం లేదా అన్న మరోప్రశ్నకాయన సమాధానం ఆలోచించాల్సి ఉందన్నారు

ఆంధ్రప్రదేశ్‌లో ఈసారి 8 లక్షల టన్నుల బియ్యం మిగులు

ఆంధ్రప్రదేశ్‌కు కొత్త గవర్నర్ గా సాచార్

నియామకాన్ని ప్రకటిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు

న్యూఢిల్లీ, జూన్ 11

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నూతన గవర్నరుగా శ్రీ భీమసేన సాచార్‌ను నియమిస్తూ యీవేళ రాష్ట్రపతి భవన్ నుండి ఒక ప్రకటన వెలువడింది.

శ్రీ భీమసేన సాచార్ ప్రస్తుతం ఒరిస్సా గవర్నరుగా ఉంటున్నారు ఇప్పుడు ఆయన స్థానే ఒరిస్సా గవర్నరుగా శ్రీ నైనా ఎన్ సుక్తాంకర్ నియమింపబడ్డారు కూడా

ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎం. చెంచయ్య కేంద్రంపిలుపుపై ఢిల్లీకి వెళ్ళి ఉన్నారు ఇప్పుడాయనను ఏ పదవికి నియమించేది నేడు తెలియాలేదు.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషనుకు నూతన సభ్యుడుగా శ్రీ ఎస్ హెచ్. జహీర్‌ను నియమిస్తూ నేడు రాష్ట్రపతి మరో ప్రకటన చేశారు జూన్ 1 నుండి యూనియన్ కమిషన్ అమల్లోకి వచ్చినట్లే (యు పి ఐ)

సహకార వ్యవసాయం

త్వరపడి ప్రవేశపెట్టరాదని - ప్రొఫెసర్ మామిడిపూడి

నెల్లూరు, జూన్ 11

నెల్లూరు జిల్లా ఆరవ సహకార మహాసభకు అధ్యక్షతవహిస్తూ ప్రొఫెసర్ మామిడిపూడి వెంకటరత్నయ్య మన దేశంలో త్వరపడి సహకార వ్యవసాయాన్ని ప్రవేశపెట్టగూడదన్నారు సహకార వ్యవసాయం అధికోత్పత్తికి అంతవరకు దోహద మివ్వగలదో సోషలిస్టు ప్రయోగాలవల్ల ఫలితాలను తబ్బుకొనవలెను అందుకుగాను ప్రభుత్వం ప్రయోగాత్మకంగా కొందరికి కు ఇచ్చిన ప్రభుత్వ భూములలో సహకార వ్యవసాయాన్ని చేయించవలెను తమ భూముల యాజమాన్యాన్ని వదలుకోన ఇష్టపడని రైతులతో సహకార వ్యవసాయాన్ని చేయించడంవల్ల ఎక్కువ ప్రయోజనముండబోదు" అనితెలిపారు 'నూతన సాంఘిక వ్యవస్థను నిర్మించడానికి అన్నిదేశాలు సోషలిజాన్ని అంగీకరించినవి అమెరికన్‌లుగూడా సిద్ధాంత రీత్యా దీనికి వ్యతిరేకంగా అగుపడుతున్నను ఆచరణలో సోషలిస్టులేను' అని వీరన్నారు

పూనా నగరంలో దొంగతనం

రేడియో విడిభాగాల ఫ్యాక్టరీనుండి 3 యంత్రాల అపహరణ

పూనా, జూన్ 11

పూనానగర పరిహద్దులలో గత రాత్రి విచిత్రమైన దొంగతనం జరిగినది దాదాపు 15 మంది దొంగలు రేడియో విడిభాగాలు ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీపై దాడిచేసి రు ఒక లక్ష విలువగల యంత్రములను ఎత్తుకొని వెళ్ళారు ఈ ఫ్యాక్టరీ నగరపు అవలి భాగంలో ఉండటంవల్ల వీరి దొంగతనాన్ని ఎక్కువ అనుకూలాలు లభించినవి అక్కడ కావలాడున్న ముగ్గురి నోట్లో గుడ్డలుక్రుక్కి తమ పనిని వీరు పూర్తిచేసుకొన్నారు

వీరు అపహరించిన మూడు యంత్రాలు దాదాపు 5 వందల పౌన్లు బరువుగలవి

శరీరముకాలి యువతి మృతి

హైదరాబాద్, జూన్ 11

[illegible]దాబాద్ రెడ్డి బస్తీలోని శ్రీ [illegible]రెడ్డి కుమార్తె (15 సం॥) [illegible] 4 వ తేదీ సాయంత్రము [illegible]మంలోని భర్తగృహంలో [illegible]ంకగా చీరకు నిప్పంటు[illegible]మునకు గురైనది, వెం[illegible]

అసెంబ్లీకి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ఎన్నిక

చెల్లనేరదని [illegible] పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్, జూన్ 11

ఖమ్మం లయోజకవర్గంనుండి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ఎన్నిక చెల్లనేరదంటూ లుగ్గలేటి కృష్ణయ్య ఎన్నికల పిటిషన్ పెట్టుకున్నారు

శ్రీ కృష్ణయ్య తన పిటిషన్‌లో ఖమ్మం ద్విసభ్యనియోజకవర్గం నుండి తాను గూడా జనరల్ సీటుకు శ్రీమతి లక్ష్మీకాంతమ్మపై పోటీ చేశానని కొన్ని కారణాలవల్ల ప్రిసైడింగ్ ఆఫీసర్ ఉదయం 9-30 గంటలకు పోలింగ్‌కు అనుమతించక పోవటంవల్ల 100 ఓటర్లు ఓటు వేయకుండా వెళ్ళిపోయినారని సాయంత్రం 5 గంటలప్పుడు ప్రిసైడింగ్ ఆఫీసర్ గుర్తింపు స్లిప్‌ల ఇవ్వడం ఆపుచేయవలసినదిగా ఉత్తర్వు చేశాడని అప్పుడు రెండు వందల ఓటర్లకు పైగా ఓటు చేయుటకు నిలబడిఉండిరని ముత్తుగూడాలో 1018 ఓటర్లు ఉండగా అందు 647 మందే ఈ కారణాన ఓటువేయ గలిగారని అందు శ్రీమతి లక్ష్మీకాంతమ్మకు 155 ఓట్లు తనకు 380 ఓట్లు వచ్చినవని దాదాపు 351 ఓటర్లూ పైములేకపోవడంవల్ల ఓట్లు వేయలేక పోయినారని వారు తప్పక తనకు ఓటు వేసేవారని వారిని ఓటు వేయనీయక పోవడంవల్ల ఫలితాలు వేరైనాయని తెలుపుకొన్నారు అందువల్ల శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ఎన్నిక చెల్లనేరదని ప్రకటింపవలసినదిగా ఎన్నికలకమిషనర్‌ను కోరారు

మానవులను మానవులుగానే కాక మహాత్ములుగా చేయగల భగవత్కృష్ట గ్రంథం భగవద్గీత

గీతా సప్తాహోత్సవాల్లో ధార్మిక ప్రసంగాలు

(మా విలేఖరి)

వరంగల్, జూన్ 11

"మానవులను మానవులుగానే కాక మహాత్ములుగా చేయగల భగవత్కృష్ట గ్రంథం భగవద్గీత భగవంతుడు మానవత్వాన్ని సంపూర్ణంగా అనుకరించి అనుభవించి మానవాళ్ళు దయాన్ని ఉద్దేశించి ఆదేశపూర్వకంగా ప్రవచించిన యీ గీతా గ్రంథం ప్రతి మానవుని మానసిక వ్యాధులను తొలగించగల అనుభవ రికిత్సగంథి" అని గీతా సప్తాహ మహోత్సవాల సందర్భంగా నేడు శతావధాని శ్రీ కృష్ణమాచారి (కోటప్ప సంస్కృత కళాశాల ప్రధానాధ్యాపకులు) ప్రసంగిస్తూ అన్నారు

గీతా సప్తాహ ద్వితీయ దిన కార్యక్రమంలో నేడు ఉదయ మధ్యాహ్న హవనాదికములఅనంతరం శ్రీ కందాళాకాశయ్యగారు శ్రీకృష్ణుని చిత్రపటావిష్కరణ జరిపారు తత్పశ్చాత్ జరిగిన సభకు శ్రీ ఖండవల్లి బాలేందు శేఖరం అధ్యక్షత వహించారు

స్థానికాయువేద కళాశాల కార్యదర్శి శ్రీ భాస్కరలింగశాస్త్రి ప్రభృతులు గీతా సప్తాహోత్సవం వల్ల నేకాక తద్వారా జ్ఞానయోగ అధికి పొందితే తప్ప ఆధ్యాత్మిక చింతన అసాధ్యమనీ మన సారస్వతం అటువంటి ఆధ్యాత్మిక చింతనకు అనుగుణమైనదనీ అభిప్రాయపడ్డారు శ్రీ మల్లాది చంద్రశేఖర శర్మ ఉపన్యసిస్తూ లోకోద్ధరణకు ధర్మసంస్థాపనకు మానవ ధర్మ నిర్వహణకు రామావతారం ఏర్పరిచినట్లు ఆత్మానం మానుషం మన్యే అనియుద్ధ కాండంలో రాముడు అంటాడు భాగవతంలో శుక యోగి రామావతార ప్రశస్తిలో మర్త్యావతార స్థితి మర్త్య శిక్షణం అన్నాడు ఇదే రామావతార ప్రవర్తన ఇదే వాల్మీకి రామాయణ పరమ తాత్పర్యం నిస్వార్థ కర్మవల్ల లోకోద్ధరణ సాధింపబడుతుంది అని ఆయన అన్నారు -

గీతా మంటపంలో జరుగుతున్న యీ సభల సందర్భంలో ఇతరులనేకులు కూడా ఉపన్యసించారు

కార్పొరేషన్ సిబ్బందికి కరువుభత్యం హెచ్చింపు

ఇందువల్ల అయ్యే అదనపు వ్యయాన్ని ప్రభుత్వం గ్రాంటుగా మంజూరు చేయగలదట

హైదరాబాద్, జూన్ 11

రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థల సిబ్బందిలో కొన్ని తరగతుల వారికి, ప్రభుత్వ పారిశ్రామిక వాణిజ్య సంస్థల సిబ్బందికి, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రస్తుతం ఇచ్చే కరువుభత్యాన్ని మరి ఆరు రూపాయలకు హెచ్చించాలని ఇటీవల చేసిన నిర్ణయం హైదరాబాదు, సికింద్రాబాదు కార్పొరేషన్‌ల సిబ్బందికి కూడా 1-4-57 నుంచి వర్తింపచేయాలని ఆదేశించింది

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌లో 4,823 మంది ఉద్యోగులు సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషనులో 937 మంది ఉద్యోగులు వున్నారు వీరికి కరువుభత్యం రూపాయలు హెచ్చించి నందువల్ల పెరిగే ఖర్చుకయ్యే సొమ్మును ప్రభుత్వం కార్పొరేషన్‌లకు గ్రాంటుగా యిస్తుంది

మెదక్ జిల్లా ముఖ్యస్థాన సమస్య

శ్రీరామ్‌దాస్ నిరశనదీక్షకు ప్రజల సానుభూతి

మెదక్, జూన్ 11

సంగారెడ్డినుండి మెదక్‌కు జిల్లా కార్యాలయాల మార్చాలని డాక్టర్ రామ్‌దాస్ ప్రారంభించిన నిరాహారదీక్షకు సానుభూతి సూచకంగాఇక్కడి ప్రజలు పెద్ద ఊరేగింపు తీశారు

మెదకు పట్టణంలో దుకాణాలన్నీ మూసివేసి హర్తాళం జరుపబడినది. ప్రజాప్రతినిధులు హోంమంత్రికొండా వెంకటరంగారెడ్డిగారిని కలసి ప్రజా వాంఛితాన్ని అనుసరించి జిల్లా కార్యాలయాల సంగారెడ్డినుండి మెదక్‌కు మార్చించాలని కోరగా వారు ఈసందర్భంలో అవసరమైన చర్యలు తీసుకొన వాగ్దానంచేశారు

మెదకులోజరిగిన బహిరంగసభలో ఆర్ వెంకటేశ్వరరావు ఎం ఎల్ ఏ ప్రసంగించారు

గజ్వేలు తాలూకా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వి వెంకటనర్సింహారావుగారు ఈసందర్భంలో ఒక పత్రికా ప్రకటనచేస్తూ ఇలా తెలిపారు శ్రీ రాందాస్ గారు ఈసమస్యపై నిరశనదీక్ష బూనుటకు ఇది అనువైన సమయం కాకున్నా వారి చర్య సక్రమ మూ సమర్థనీయమూ అన్ని రాజకీయ పక్షాలు వ్యక్తులు శ్రీరామ్‌దాస్ దేని కోసము తమజీవితాన్ని త్యాగంచేయుటకు పూనుకొన్నారో ఆసమస్యను బలవరచాలి ప్రజల అవసరాలు వారి వాంఛితాలపట్ల పరిపాలకులు పెడచెవినిపెట్టడం సరికాదు ప్రభుత్వంజిల్లా కార్యాలయాలను మెదకుకుమార్చించగలదని హామీఇచ్చి వారి దీక్షను విరమింపచేయడం సముచితం

పోరుమామిళ్ల బ్లాకు

1957 ఫిబ్రవరితో అంతమైన కాలంలో గమనార్హమైన అభివృద్ధి

కడప, జూన్ 11

బద్వేలు తాలూకాలోని పోరుమామిళ్లబ్లాకు ఆంధ్రలోని 18జాతీయ విస్తరణ బ్లాకులలో ప్రథమ శ్రేణికి చెందిన అభివృద్ధిని సాధించినది యీ బ్లాకు ప్రాంతంలో వ్యవసాయంలో గమనార్హమైన అభివృద్ధి కలిగినది యీ బ్లాకు ప్రజలు రు 17 వేలు నగదు మరియు శ్రమదానంలో రోడ్డుపని నారు అభివృద్ధి పనులవల్ల 130 వేల కుటుంబాలకు లాభం కలిగినది

శ్రీకాకుళం జిల్లా పంచాయతీ అధ్యక్షుల సమావేశం

హైదరాబాద్ జూన్ 11

జిల్లా పంచాయతీ అధ్యక్షుల సమావేశము శ్రీకాకుళంలో 15-6-57 న ఉదయం 8 గం॥ జరుగుతుంది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి యీ సమావేశాన్ని ప్రారంభిస్తారు స్థానిక పరిపాలనామంత్రి దానికిఅధ్యక్షతవహిస్తారు

జిల్లాలోని పల్లె, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి జాతీయ ప్రణాళిక కేలా రోడ్డ్డాయో వివరించడానికి 15-3-57 న ఒక ప్రదర్శన కూడా జరుపబడుతుంది

దక్షిణదేశంలో సహజంగా తీవ్రస్థితి లేదని శ్రీ జైన్ అభిప్రాయం

ప్రధాని విదేశ పర్యటనకు వెళ్లేలోగా కనీస ధరల విధానం తేల్చాలని సంకల్పం

కేంద్ర మంత్రిత్వశాఖల ఆర్థికసంఘ ప్రత్యేక సమావేశంలో ఆహారపరిస్థితి సమీక్ష

న్యూఢిల్లీ, జూన్ 11

కేంద్రమంత్రిత్వ శాఖల ఆర్థికసంఘం నేడు సమావేశమై దేశంలో ఆహార పరిస్థితిని గురించి చర్చించింది దక్షిణ భారత దేశంలో ఆహార పరిస్థితిని తెలుసుకొని తిరిగి వచ్చిన కేంద్రాహార మంత్రి శ్రీ ఎస్ కె పాటిల్ ఢిల్లీలో పాల్గొన్నారు- ధరలు పెరుగకుండా ఎలా అదుపులో పెట్టాలి, ఆహార ధాన్యాల కనీస ధరల నిర్ణయం విషయంలో భారతప్రభుత్వ విధానాన్ని ప్రధానినెహ్రూ 14 వ తేదీన విదేశపర్యటనకు వెళ్లక మునుపే ఏవిధంగా తేల్చాలి అన్న సమస్యల పరిశీలనకు నేటి యీ అత్యవసర ప్రత్యేక సమావేశం జరిగిందని తెలుస్తున్నది-

దక్షిణదేశ పర్యటనను గించుకొని తిరిగివచ్చిన కేంద్ర ఆహారమంత్రి శ్రీ పాటిల్ దక్షిణ భారతంలో ఆహార పరిస్థితి విషయంలో ఎటువంటి ఆందోళనకర పరిస్థితిగాని సహజంగా లేదని భావిస్తున్నట్లు తెలుస్తున్నది ఇకపోతే ఆంధ్రప్రదేశ్‌లో యీ యేడాది 8 లక్షల టన్నుల బియ్యం మిగులు ఉండగలదని ఆయన భావించారు ఇందులో రెండు లక్షల టన్నులు బొంబాయి, కేరళ, పశ్చిమ బెంగాల్‌లకు తరలించబడినట్లు విశ్వసింప బడుచున్నది, ఇది వరకువలె కాక రైతులు ఇప్పుడు 60 శాతం ధాన్యం నిల్వచేసుకున్నారట అత్యవసర వస్తువుల చట్టం అమలుసుగురించి, దక్షిణ ఆహార ప్రాంత నిర్మాణ ప్రసక్తిని గురించి యీస్టాకిస్టులు విరుచుకున్నారు కాబట్టి కాచుకొన్న నిల్వలన్నీ క్రమంగా బైటపడుతున్నట్లు యీ సమావేశపు చర్చలలో తెలుపబడింది

ఉత్పత్తి ఖర్చులకు సంబంధించిన సరైన స్టాటిస్టిక్స్ లేనందున ప్రభుత్వం కనీసధరలను నిర్ణయించ జేకపోతున్నట్లు సమావేశంలో అభిప్రాయం వెల్లడించబడింది ఇందువల్ల కనీస ధరలను నిర్ణయించే బదులు రైతులకు ఉత్పత్తిని ప్రోత్సహిస్తూ సరాసరి సమంజసమయిన ధరలను ప్రభుత్వం హామీ యివ్వగలదట

ఈలోగా వ్యవసాయ విభాగపు స్టాటిస్టిక్సు తయారు చేసేందుకు ప్లానింగు కమీషన్ యంత్రాంగ మంతా పునర్వ్యవస్థీకరింప బడగలదని తెలుస్తున్నది

ఇక ధరలతగ్గించే చర్యలుగా 12 రాష్ట్రాల్లో బియ్యం, పప్పు కొనుగోలుకు సంబంధించి అత్యవసర వస్తువుల చట్టం అమలుపరచడమే కాక ఆహార పరిశ్రమలోన్‌లను ఏర్పరచడానికి కూడా ప్రభుత్వం ముందడుగు వేయగలదు ఇంతకుమునుపు ధరలతగ్గించే చర్యలుగా, ప్రభుత్వ నిల్వల నధికం చేయడం, చవుకధరల దుకాణాలు తెరువడం, పరపతిసౌకర్యాలు పరిమితం చేయడం జరిగింది

అభివృద్ధి కృషిలో పంచాయతులు సహకార సంస్థల పాత్ర

కొణదుర్గ్ జాతీయ విస్తరణసర్వీసును బ్లాకును ప్రారంభిస్తూ మంత్రి శ్రీ వి. బి. రాజు వివరణ

మహబూబ్‌నగర్, జూన్ 11

"కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమం ముఖ్యంగా ప్రజల కార్యక్రమం ప్రభుత్వ వ్యవస్థ ప్రజలకు తోడ్పాటునిస్తూ ఉంటుంది కాబట్టి యీ అభివృద్ధి కార్యక్రమ రంగంలోకి ప్రధానంగా ప్రజా వ్యవస్థలైన పంచాయతులు, సహకార సంస్థలు ప్రవేశించాలి కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాల విజయం యీ వ్యవస్థల మీద ఆధారపడి ఉంటుంది కట్టడాలు నిర్మాణాలు మిన్నగు పనులను పంచాయతులు, ఫెర్టిలైజర్లు, విత్తనాలు తక్కావి అప్పులు మున్నగువాటి పంపకం వ్యవహారాలు సహకార సంస్థలు చేపట్టి నిర్వహించాలి" అని ప్లానింగ్ అభివృద్ధి శాఖలమంత్రి శ్రీ వి బి రాజు నిన్న కొణదుర్గ్ జాతీయ విస్తరణ సర్వీసు బ్లాకుకు ప్రారంభోత్సవం జరుపుతూ కోరారు

ఈ ప్రారంభోత్సవానికి చుట్టుపట్ల గ్రామాలనుండి 8 వేలమంది వచ్చారు మహబూబునగర్ జిల్లాను 22 అభివృద్ధి బ్లాకులక్రింద విభజించారు, ప్రస్తుతం ఆరు బ్లాకులలో పనిసాగుతున్నది

కొణదుర్గ్ జాతీయ విస్తరణ సర్వీసు బ్లాకును ప్రారంభిస్తూ మంత్రి శ్రీ వి. బి. రాజు కమ్యూనిటీ డెవలప్‌మెంటు, జాతీయ విస్తరణ సర్వీసులలో అధికంగా వ్యవసాయ కోత్పత్తికి ప్రాధాన్యం యివ్వవలసి వస్తుందని నొక్కివాంచారు ఆహారోత్పత్తి, కుటీర పరిశ్రమలు, పశుసంపద అభివృద్ధి మున్నగువాటిపై శ్రద్ధచూపుతూ ఈ రంగాలలో టార్గెట్లను సాధించడం యీ నాడు ముఖ్యావసరమని ఆయన తెలిపారు -ఇందుకు పరిపాలనా యంత్రాంగం ప్రజలకు తోడ్పడాలనీ మైనర్ ఇరిగేషన్ అవకాశాలన్నింటినీ తక్షణమే వినియోగానికి తేవాలనీ అశాలస్యంగా రైతాంగానికి ఫెర్టిలైజర్లు విత్తనాలు చేరే ఏర్పాట్లు జరగాలనీ మంత్రి శ్రీ వి బి రాజు అన్నారు

స్థానిక పంచాయత్ బోర్డు, యూత్ క్లబ్‌లవారు మంత్రికి సన్మానపత్రంసమర్పించారు కలెక్టర్ శ్రీ జి విఠల్ మంత్రిని ఆహ్వానించారు నిన్నసాయంత్రం శ్రీ వి బి రాజు షాద్‌నగర్ కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకు ప్రాంత కేంద్ర స్థానంలో ఒక సమావేశం కేంద్రాన్ని తెరిచారుకూడా

శ్రీ వి బి రాజు నిన్న జిల్లా అధికారులు సమావేశమందుకూడా ప్రసంగించారు కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలు వేరే వ్యవహారంగా చూడబడరాదనీ పంచవర్ష ప్రణాళికాంతర్గత విషయాలుగానే వాటిని నిర్వహించాలనీ ప్రత్యేకంగా ఏర్పడిఉన్న అభివృద్ధి శాఖ కమ్యూనిటీ కార్యక్రమనిలయం పట్ల బాధ్యత వహించాలనీ ఆయన యీ ప్రసంగంలో తెలిపారు

"ప్రభుత్వం, చెప్పినట్లు చెయ్యబోదులే!"

బియ్యాన్ని నిలవచేయాలనుకొనే కొందరి అభిప్రాయం

భద్రాచలం, జూన్ 11

ఇక్కడ బియ్యం ధర ఇంకా అధిక స్థాయిలోనే ఉంటి ఉన్నారు కాని ప్రభుత్వం ధరలు తగ్గించడానికి చర్యలు తీసుకోబోతున్నట్లు ప్రకటించి ఉన్నందున యీ ధరకు కొని వ్యాపారంచేయడానికి వ్యాపారస్తులెవరూ ముందుకు రావడం లేదు

అప్పటికి పెద్దపెద్ద నిల్వలు ఉన్న ప్రముఖ వ్యవసాయదారులు మాత్రం నిల్వలతో వే ఉన్నారు ఎందుకంటే ప్రభుత్వం ఏవో చర్యలు తీసుకొని నిల్వలను వశ పరచుకొంటామన్న దేగాని, అన్నట్లుగా చెయ్యబోయిందా కనుక ఏమీ ఫర్వాలేదని వారు ఉద్దేశిస్తున్నట్లు మరింత బియ్యాన్ని నిల్వ చేయడానికి సిద్ధపడుతున్నట్లు తెలుస్తున్నది (యు పి ఐ)

పూర్తి జీవితభీమా పాలసీలుపొందినవయోవృద్ధులు

లకు రియాయితీ

8వ సంవత్సరం చందాల నుండి ప్రీమియములు కట్టనక్కరలేదట

బొంబాయి, జూన్ 11

పూర్తి జీవితభీమా పాలసీలపై గైకొన్న వయోవృద్ధులకు ప్రీమియముల విషయంలో కొంత రియాయితీ ఇవ్వడానికి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ నిశ్చయించింది

జీవిత పర్యంతం ప్రీమియములు కట్టుకూడా ఉండవలసిన పద్ధతిపై పూర్తి జీవిత భీమా పాలసీలు గైకొన్న వయోవృద్ధులంతా వారికి 80 సం॥ వయస్సు వచ్చిన సిమ్మట పూర్తి ఆయ్యే భీమా పాలసీ సంవత్సరం నుండి ఆపై ప్రీమియములు కట్టనక్కరలేదు. లేదా అంతకన్నముందే శేకవ పాలసీ సంవత్సరం ముగిసినట్లయితే కూడా అప్పటినుండి ప్రీమియములు కట్టనవసరం లేదు

ఈ రియాయితీ జూన్ 1 నుండి అమలులోకి వచ్చినట్లే. జూన్ 5 వరకు కట్టవలసి ఉండే ప్రీమియములుమాత్రం తప్పక కట్టాలి (యు పి ఐ)

ఇంగ్లీషు షార్ట్‌హాండ్, టైపు రైటింగ్ పరీక్షలు

హైదరాబాద్, జూన్ 11

హైదరాబాదు - దక్కన్ సాంకేతిక విద్యాశాఖచే నిర్వహించబడుఇంగ్లీషు షార్ట్‌హాండ్ టైపురైటింగ్ ప్రభుత్వ పరీక్షలు జూన్ 17 నుంచి 20 - రెండు రోజుల కలుపుకొని - వరకు ముస్లిం జంగ్ బ్రిడ్జికి సమీపంలోగల ప్రభుత్వ నిటి కళాశాలలో జరుగగలవు

పై పరీక్షలలో ప్రవేశం కొరకు గుర్తించబడినట్టి సంస్థల ద్వారా దరఖాస్తులు పెట్టుకున్న అభ్యర్థులు ప్రవేశ పత్రాలను ఆయా సంస్థల నుండి పొందవచ్చును ప్రైవేటు అభ్యర్థులకు తపాలా కట్టాలి వారి చిరునామాకు పంపబడ్డారు (యు పి ఐ)

ఈ జూలై 1 నుండి 4 వంతు నీటి తీర్వు హెచ్చింపు

రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, జూన్ 11

నీటి తీరువను ప్రస్తుతమున్న రేట్లకన్న 25 శాతం అధికం చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ కొత్త నీటి పన్ను రేట్లు జూలై 1 నుండి అమల్లోకి వస్తాయి.

నీటి తీరువ రేట్లు 25 శాతం హెచ్చింపబడిన గరిష్ట పరిమితుల వివరాలు ఇవి

రోఫసల్ పంటలు తప్ప అన్ని ఇతర పంటలకు-

మొట్టమొదట సేద్యం చేయబడిన పంటకు ఎకరాకు రు 10 చొప్పున, రెండోపంట లేదా మూడో పంటకు ఎకరాకు రు 5 చొప్పున,

రోఫసల్ పంటకు ఎకరాకు రు 15 చొప్పున

ఈ రేట్లు నదుల ఊటనుండి కాక స్వయంగా నీటిని యివ్వగల బావులు, చెలమలు, చెరువులనుండి సేద్యమయ్యే చేలకు సంబంధించి వర్తించవు

జంటనగరాల మలయాళీల సంఘం

మలయాళీ బోధనకై ప్రాథమిక పాఠశాల స్థాపనకు నిర్ణయం

హైదరాబాద్, జూన్ 11

హైదరాబాద్ కేరళసమాజపు తొలి వార్షికోత్సవం మొన్న జరిగినది జంటనగరాలకు చెందిన దాదాపు 400 మలయాళీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు దీనికి హిమాయత్‌సాగర్‌లోని జిల్లా లెవల్ కోఆపరేటివ్ ఆఫీసర్స్ ట్రయినింగ్ కేంద్ర ప్రిన్సిపాల్ సి వి నాయర్ అధ్యక్షతవహించారు

ఈ సందర్భంలో స్థాపింపబడిన మలయాళీ గ్రంథాలయానికి డిఫెన్స్ అకౌంట్స్ జాయింట్ కంట్రోలర్ బి ఎమ్ మీనన్ ప్రారంభోత్సవము చేశారు ఇందు 300 మలయాళీ గ్రంథాలు, నూటఇంగ్లీషు గ్రంథాలు చేర్పబడినవి సి వి నాయర్ యీ సందర్భంలో ప్రసంగిస్తూ జంట నగరాలలోని మలయాళీల సాంఘిక, ఆర్థిక పరిస్థితులు అభివృద్ధికి కృషిచేయడమేకాక, ఇతర భాషల ప్రజలలో గూడా సౌహార్దతత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు సమాజ అధ్యక్షులు సి కె మీనన్ తమస్వాగత ప్రసంగంలో మలయాళీ పిల్లలకు మలయాళాన్ని బోధించేందుకు త్వరలో ఒక ప్రాథమిక పాఠశాల నెలకొల్పబడగలదని యీ సంవత్సరం ఓనమ్ పండుగకు సమాజమాసపత్రిక ప్రత్యేక సంచిక తీయబడగలదని మలయాళీ పిల్లలకు తోడ్పడేందుకు ఒక నిధి గూడా ఏర్పరచబడగలదని వివరించారు

బొంబాయి మునిసిపల్ కార్మికులు

బొంబాయి, జూన్ 10

మునిసిపల్ పాలక వర్గము తమ కోర్కెల తీర్చకపోయినచో ఈ నెల 25 నుండి అనిర్దిష్టంగా సమ్మెను జరుపుటకు మునిసిపల్ మజ్దూర్ సభ నిర్ణయించినది

మునిసిపల్ కార్మికులు వేతనాలలో హెచ్చింపు కరువు భత్యం పెంపుదల మంచిగృహవసతిఖర్చుకాలంలో సెలవు మున్నగుసౌకర్యాలకోరుతున్నారు పది నెలక్రితమే మునిసిపల్ కార్మికులు తమ డిమాండ్ల అధికారులకు నివేదించినా అవి ఇంతవరకు పూర్తిచేయబడనందుకు కార్మికుల సమావేశములో విమర్శింపబడినది

వ్యవసాయ మంత్రి పర్యటన

హైదరాబాదు, జూన్ 11

వ్యవసాయశాఖ మాత్యులు శ్రీ పి తిమ్మారెడ్డి పర్యటన కార్యక్రమం మార్చబడింది దాని ప్రకారం ఆయన 14-6-57 ఉదయం 8 గంటలకు చింతపల్లిలో కారులో బయలుదేరి తంగేడుపల్లి అక్కడనుంచి నరసీపట్నంవెళ్లి మళ్లీ అక్కడినుండిమధ్యాహ్నం 2 గం॥ వేళ రామచంద్రాపురం మెయిల్లో బయలుదేరి విజయవాడ వెళ్తారు విజయవాడనుంచి రాత్రి 11-20 గం॥ బయలుదేరి అమరావతి ఉదయం 9-50 గం॥ సికింద్రాబాదు చేరుతారు

DIAL 5505 HANAGRAPH FOR COMMERCIALS



డాక్టర్ ఎస్ ఎం లుఖ్మాన్

నేటికి

నలుభై ఏండ్ల వెనుక

హైదరాబాదు రాష్ట్రములో
ఏకండ్ల పరీక్షకుడు?
ఏకండ్ల అద్దములు చేయువాడు?
ఏ కళ్ళాగారము ఉండెను?
మరియు కండ్ల అద్దముతో పరిశ్రమ
కును, నేత్రపరీక్షకును హైదరాబాదు
లో ఎవరి వద్ద ఎవరు వేశారో మీకు
బాగా తెలుసును

నేడు కూడా

కీ॥ శే॥ డాక్టర్
హెచ్. ఎం సుల్తాన్

డి ఓ (క్షుకర్తా) కంటి వైద్యుడు,
మధుమేహపరీక్షలు, కండ్ల జోళ్లు
సిద్ధముచేయువారి
కుమారుడు

డా॥ ఎస్ ఎం లుఖ్మాన్

కండ్ల పరీక్షకులు, అద్దముల
తయారుచేయువారు (ప్రత్యేక)
సుమారు 23 సంవత్సరాల నుండి
హైదరాబాదు నగరములోను, జిల్లాల
లోను ప్రజాసేవ చేయుచున్న విష
యము అధికారులు ప్రజలు ఒప్పు
కొన్నారు మీరు కూడా డాక్టరు
గారి క్రింది అడ్రస్‌పై సలహా
తీసుకోండి

అడ్రస్ - మేనేజరు పోరూం,
మరియు కార్ఖానా-

జనతా ఆప్టీషియన్

కండ్ల పరీక్షకులు, ప్రత్యేక అద్ద
ములు కట్టువారు న్యూ వసంతవిహార్
గన్‌ఫౌండరీ దగ్గర సికింద్రాబాద్
హైదరాబాదు ఫోన్ 51141

పన్నెకతో కూడిన
ఉపయోగమునకు

ఓరియంటల్ పంకాతో

మీ ఇండ్లను అలంకరించండి



డీలర్స్ కంటెన్సర్ టైప్
దృఢముగా నుండి నిశ్శబ్దముగా
పనిచేయును
36", 48", 56", 60 సైజులలో
లభించును

ఆంధ్ర ప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు

టెరిటోరియల్ ఏజెన్సీస్

సుల్తాన్ బజార్,
హైదరాబాదు - 1
మరియు విజయవాడ-2

సంతోషప్రదమైన
9 వ వారము

ఎ. వి. యమ్. వారి

మన పాప్ తారి

ప్రభాత్ -- హైదరాబాద్.

మరియు 2 వ వారము
మోహని - తిరందాజ్
నిజామాబాద్, కరీంనగర్.

కర్ణాటక టాకీస్ లిమిటెడ్
Trupu

మదీనదర్‌బార్ అగర్‌బత్తి

రిజిస్టర్డ్
అన్నిరకముల
బత్తీలకంటే
శ్రేష్ఠమైనది

హేవళంబి సం॥ జ్యేష్ఠ శు॥ పూర్ణిమ
వ 3-32 జ్యేష్ఠ రా 7-28
రా వ 3 51 మో 5-32 వరకు
ఏరువాకపూర్ణిమ కార్యమున్వాది
1957 జూన్ 12 బుధవారము
శాలివాహనశకం శేది (22 3 1879)

మన సంస్కృతి: యాజమాన్యం

గాలిమీద, నీటిమీద యెవరి యాజమాన్యమైనా వుండగలదా? అట్టి తరి భూమిమీద యాజమాన్యము వ్యక్తులది యెందుకుండవలెను? పరమేశ్వరుడు గదా దానిని సృజించినది! అందువలన అందరికీ అది భోగ్యము కావలెను భారత దేశపు సంస్కృతిలోని నాణ్యం ఏమిటంటే అది వ్యక్తిగత యాజమాన్యాన్ని అంగీకరించదు

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1957 జూన్ 12

బుధవారము

కళాశాలలలో ప్రవేశము

త్వరలో వివిధ కళాశాలలు
ప్రారంభము కాగలవు. గడచిన
సంవత్సరము అనుభవము ప్రకా
రము కళాశాలలలో సీట్లు దొర
కుట ఒక పెద్ద సమస్యయైనది
అసలు మెట్రిక్యులేషన్ పరీక్షలో
ఉత్తీర్ణులగుచున్న వారి యొక్క
సంఖ్యయే స్వల్పము. ఆ కొద్ది
మందికైనను పూర్తిగా కళాశాలల
ప్రవేశముదొరకకపోవుట సంతాప
కరమైన సంగతి. అందుచేత
యీ విషయమై తగిన శ్రద్ధ
వహింపబడుట అవసరము

నాలుగు రోజుల క్రింద విశ్వ
విద్యాలయ ఉపాధ్యక్షులు ఒక
పత్రికా విలేఖరుల సమావేశ
ములోమాట్లాడుచు యీ సంవత్స
రము వివిధ కళాశాలలలో సీట్ల
సంఖ్య హెచ్చింపబడినదని చెప్పి
యున్నారు కాని యీ వివరాలు
పరిశీలించినప్పుడు హెచ్చింప
బడిన సీట్ల సంఖ్య స్వల్పముగా
నున్నదని చెప్పకతప్పదు. అంతే
కాక గత సంవత్సరము లేని
సమస్య యీ సంవత్సరము
యింకొకటి ఉత్పన్నమైనది.
ఆంధ్ర ప్రాంతమునుండి వచ్చిన
ఉద్యోగుల యొక్కయు, న్యాయ
వాదుల యొక్కయు పిల్లలకు
సీట్లు యీయవలసిన బాధ్యతయే
యీ సమస్య. ఈ సమస్య స్వరూ
పములు పరిశీలించినపుడు ప్రస్తు
తము హెచ్చింపబడిన సీట్లవలన
స్థానిక విద్యార్థులకు, తెలంగాణ
విద్యార్థులకు కలుగు సౌకర్యము
యేమియునులేదని చెప్పిన అతి
శయోక్తి కాజాలదు

ఈ యిబ్బందులను దృష్టిలో
నుంచుకొని గత సంవత్సరము
మన జిల్లాలలో ఖమ్మం, కరీం
నగరము, నిజామాబాదు, నల్ల
గొండ, సిద్దిపేటలలో క్రొత్త కళా
శాలలు ప్రారంభింపబడినవి
ఈ కళాశాలలలో యీ సంవత్స
రము మన అవసరాలకు తగిన
విధముగా సీట్లసంఖ్య హెచ్చింప
బడుట అవసరము ఇందుకొరకు
ఆ కళాశాలలకు అవసరమైన
ఆర్థిక సహాయము కావలసి
యున్నది ఈ విషయమై ప్రజలు,
ప్రభుత్వము తగినరీతిగా సహ
కారము యిచ్చుట అవసరము.
గడచిన సంవత్సరమువలె యీ
సంవత్సరము ఉన్నత విద్య
నార్జింపదలచిన బాలబాలికలకు,
యువతీ యువకులకు ఆశా
భంగము కలుగకుండునటుల
చూడవలసి యున్నది రాజా
బహద్దర్ మహిళా కళాశాలవలన
బాలికలకు కొంత ఉపయోగము
కలుగుచున్నది ఇందుకు
ఆ కళాశాల నిర్వాహకులు అభి
నందనీయులు

తెలంగాణములో వృత్తి
విద్యకు, విశేషించి జిల్లాలలో
సౌకర్యాలు బొత్తిగా లేవనిచెప్పి
నచో అతిశయోక్తి కాజాలదు.
గత సంవత్సరము వరంగలులో
ఆయుర్వేద కళాశాలయొకటి
స్థాపితమైనది. ఇది యింకను
బాల్యదశలో నున్నది. ఈ కళా
శాల సక్రమముగా పరిపుష్టము
కావలసి యున్నది. వరంగలు
వంటి నగరములో ఒక యింజ
నీయరింగ్ కళాశాలయైన, ఒక
వైద్య కళాశాలయైనను ఉండుట
అవసరము. ఇందుకొరకు కొన్ని
ప్రయత్నాలు జరిగినవికూడ
అవి యెంతవరకు ఫలించినవో
తెలియదు ఆ ప్రయత్నాలు
సత్వరముగా సఫలము కాగల
వని ఆశించుచున్నాము.

మహబూబ్‌నగరములో గడ
చినసారి వనపర్తి సంస్థానాధీశ్వరు
లయిన శ్రీ రాజా రామేశ్వరరావు
గారు మొదలైన ఉదారుల
సహాయ సహకారాలతో ఒక పాలి
టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ స్థాపిత
మైనది. దానికి యింకను ఆర్థిక
పుష్టి కలుగవలసి యున్నది.
అటువంటి ఆర్థిక పుష్టి లభించి,
అది యొక ఉత్తమ ఆదర్శ
సంస్థగా అభివృద్ధి చెందగలదని
ఆశించుచున్నాము. నగరములో
మరొక పాలిటెక్నికల్ ఇన్‌స్టి
ట్యూట్ స్థాపనకు ప్రయత్నాలు
జరుగుచున్నవి ఆ ప్రయత్నాలు
కూడ త్వరలో ఫలించగలవని
ఆశించుచున్నాము. తెలంగాణ
జిల్లాలలో వృత్తి విద్యా సౌక
ర్యాలు యథేచ్ఛముగా లభింప
చేయుటకు అవసరము

బందరులో వరకట్న నిషేధ సంఘం

బందరు, జూన్ 10

7 వ తేదీ సాయంత్రం 6 గంట
లకు ఆంధ్రకేసరి హాలులో వరకట్న
నిషేధ సంఘమును స్థాపించుటకుగాను
శ్రీ కలవటపు సూర్యప్రకాశ రావు
గారి అధ్యక్షతక్రింద బహిరంగసభ
జరిగెను సభను శ్రీ చిట్టా బాలకృష్ణ
శాస్త్రిగారు ప్రారంభించిరి శ్రీయు
తులు పెనుమర్తి లక్ష్మీపతి శాస్త్రి,
విడియాల చంద్రశేఖర రావు, జి
రాజరత్నం (హరిజన్), మున్నగు
వారు ఉపన్యసించిరి

విజయవాడ స్నేహితులు వర
కట్న నిషేధ సంఘం కార్యదర్శి శ్రీ
తలగడదీవి రామారావు గారు
సంఘంయొక్క ఆదర్శాలు, ఉద్దేశాలు
విపులముగా చెప్పిరి శ్రీ అంకెం
వెంకటపతిగారు అధ్యక్షులుగాను,
పెనుమర్తి లక్ష్మీపతి శాస్త్రి గారు
ఉపాధ్యక్షులుగాను, విడియాలచంద్ర
శేఖరరావు గారు కార్యదర్శిగాను
శ్రీయుతులు చిట్టా బాలకృష్ణశాస్త్రి,
డా॥ యస్- ప్రకాశరావు, జి రాజ
రత్నం, కలవటపు సూర్యప్రకాశ
రావు, లంకపల్లి వెంకట్రాయుయ్య
మున్నగు సభ్యులతో ఒక అడ్‌హాక్
కమిటీ ఏర్పాటు చేయబడెను.

ఈ సమావేశమునకు ఉదయమున
జరిగిన వరకట్న నిషేధ ఆదర్శ వివా
హపు వధూవరులు కూడా వచ్చిరి
(ఓ-వి)

వేదాన్తవర్ధినీ సంస్కృత కళాశాల

హైదరాబాదు, జూన్ 11

'వేదాన్తవర్ధినీ సంస్కృతకాలేజి
బాలాజి భవనము' హిమాయత్
నగర్ నుండి నీలోఫర్‌కు మార్చ
డమైనది కాలేజి జూన్ 24 నుండి
ప్రారంభమగును ఈ సంవత్సరము
కొత్తగా ఎంట్రెన్సుపాస్‌అయినవిద్యా
ర్థులను మాత్రమే చేర్చుకొనడమగును.
క్రింది తరగతులలో సీట్లులేవు ఏవర్గ
స్థులైనను ప్రవేశార్హులే డిప్ ఓ ఎల్
మరియు బి- ఓ ఎల్- తరగతులలో
కూడ విద్యార్థులకు వారి వారి
యోగ్యతలనుబట్టి ప్రవేశము లభిం
చును

అఖిల భారత సాంకేతిక విద్యా సంఘాలు

క్రొత్త సభ్యుల నియామకం

న్యూఢిల్లీ, జూన్ 11

అఖిల భారత సాంకేతిక విద్యా
సంస్థ నియమించిన సాంకే
తిక విద్యాసంఘాల సభ్యుల సభ్యత్వ
కాలపరిమితి 1956 డిసెంబరు 31 వ
తేదీతో ఆఖరవడంతో 1957 జనవరి
1వ తేదీనుండి మరో 3 వత్సరాలు
పనిచేయడానికి ఆ సంఘాలకు క్రొత్త
సభ్యులు నియమింపబడ్డారు

గత ఫిబ్రవరిలో జరిగిన సమావే
శంలో సమన్వయ సంఘం, అఖిల
భారత సాంకేతిక విద్యా సంస్థ
ఆయా సంఘాలకు క్రింది వ్యక్తులను
సభ్యులుగా నియమించారు.

1 వాణిజ్యం శ్రీయుతులు. బి ఎన్.
దాస్‌గుప్త, డాక్టర్ నరోజీదాసు, వెల్ల
యాడుప్ప, ప్రొఫెసర్ ఎం.పి గాంధి
కోంగ్‌జి ప్రిన్సిపాల్, సిడెన్‌హాం
కాలేజిఆఫ్ కామర్సు, బొంబాయి
2- జెవులి సాంకేతికవిజ్ఞానం లాలా
శ్రీ రామ్, ఎం. పి జి నాయర్
డాక్టర్ సంజీవరెడ్డియా, వెంకట్రాం
నాయుడు, కె కె శ్రీవత్స, జి. కెమి
కల్ ఇంజనీరింగు డాక్టర్ డి.ఎన్. రాయ్,
డాక్టర్ హెచ్. ఎల్- రాయ్,
డాక్టర్ జి.పి. కేస్, డాక్టర్ పి-
ఎస్- మీన, డాక్టరు కె పి- ఫేలాన్,
4- వినియుక్త కళలు:- కె-కె-సేన్
పి-ఎన్- ఆచార్యరు, భాస్తాగిరు,
విశ్వనాథన్, డాక్టరుడి-పి- రాయ్,
చౌదరి. ర- ఇంజనీరింగు, గని విజ్ఞా
నం శ్రీ ఎస్- ఎ- కారాపూరివాలా,
నిజాబాన్, ఎన్-కె-మిశ్రా, ప్రొఫె
సరు ఎం-ఎస్- కాశరు డాక్టరు ఎస్
ఆర్-సేన్‌గుప్త, 6-శిల్పం ప్రాంతీయ
ప్రణాళికలు ప్రొఫెసర్ విశ్వనాథ్
ప్రసాద్, ఎస్- కె- బోగ్‌లేఖరు,
డాక్టరు ఫయజుద్దీన్, ఎ- పి- కన్
విండీ, సి- ఎం- మాస్టర్- 7- నిర్వ
హణ వ్యవహారాలు జె- జె- గాంధి,
డాక్టరు జె- సి- ఘోష్, లాలా
శ్రీ రామ్, అనంతరాము కృష్ణన్,
డాండేకర్, డాక్టరు ఎ-ఆర్-ముదలి
యారు-

అఖిలభారత సాంకేతిక విద్యా
సంస్థ 1946 లోనే మొట్టమొదట నెల
కొల్పబడింది- సాంకేతిక విద్యాభి
వృద్ధి వ్యవహారాలను చూసే
దేశీయ సంఘాలలో ఇదే ఉన్నత
మైనది.

శీతల జ్వర నిరోధం

సాంఘికసేవా సంస్థలకు కేంద్ర మంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 11

శీతల జ్వర నిరోధానికి స్థానిక
వైద్యులయొక్క సాంఘిక సంస్థల
యొక్క సహాయ సమీకరణకు తీవ్ర
కృషి జరపాలని తలపెట్టబడింది

ప్రభుత్వ చర్యగా ఈ వ్యాధి తో
బాధపడుతున్న రోగులకు వీలైనంత
త్వరలో వారిండ్లవద్దే చికిత్సనిర్వాటు
చేసేందుకుగాను, నగరంలో పనిచే
స్తున్న వివిధ ఆరోగ్య దళాలకృషిని
సమన్వయం చేయడానికి తలపెట్ట
బడింది.

కేంద్ర మంత్రి విజ్ఞప్తి

సాంఘిక సేవా సంస్థలకూ సంఘ
సేవకులకూ యీ వ్యాధి నిరోధానికి
పనిచేస్తున్న అధికార వర్గంతోసహకా
రించాలని ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ
ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ డి పి
కర్మార్కర్ ఇలా అన్నారు

40 ఏళ్ళ తరువాత మళ్ళీ మనలను
ఈ శీతల జ్వరం అంటుకుంది ఈ
సారి ఇదివరకు వచ్చినంత తీవ్రంగా
లేదు దీన్ని అరికట్టడానికి తగు
జాగ్రత్తలు తీసుకున్నా మద్రాసు,
బొంబాయి, కలకత్తాలోనూ కొన్ని
గ్రామ ప్రాంతాల్లోనూ ఇది వ్యాపిం
చింది. ఇప్పుడు ఢిల్లీకి కూడా ఇది
పాకింది. వ్యాధి బాధితుల్ని ప్రజల
నుంచి వేరుచేసి తగిన ప్రాంతాల్లో
వుంచి చికిత్సచేస్తూ రాష్ట్ర ప్రజా
రోగ్యశాఖలు తీసుకున్న చర్యలు,
ప్రజల సహకారం, వ్యాధిమరింత
ప్రబలం కాకుండా ఉండటానికి
చాలా సహాయం చేశాయి ఇలాంటి
అవసర పరిస్థితిలో అందరూ సహకా
రంతో పనిచేస్తే యీ వ్యాధిని తప్ప
కుండా నిరోధించగలము-

'అధికార సంస్థలకి పూర్తి సహ
యం, సహకారం అందచేయవలసిం
దిగా సాంఘిక సేవా సంస్థలను కోరు
తున్నాను ఆ సహకారం లేకపోతే
అధికార ప్రయత్నాలు పూర్తిగా
ఫలించవు'

జీర్ణకోశ వ్యాధులను కనిపెట్టే 'రేడియో మాత్ర'

జీర్ణకోశ సంబంధమైన వ్యాధు
లను కనిపెట్టడానికి ఉపయోగపడే
'రేడియో మాత్ర' అన్న సాధనం
ఒకటి అమెరికాలో తయారుచేశారు
దీనిలో అత్యంతసూక్ష్మమైన రేడియో
ప్రసారయంత్రం ఉంటుంది ప్రస్తుతం
ఈ రేడియో మాత్రను న్యూయా
ర్కులో పరిశీలన గావిస్తున్నారు
ఈ మాత్ర అంగుళం పొడవు
ఉంటుంది దీనిమట్టు కొలత అరంగు
లానికి లోపుగా ఉంటుంది రోగి
చేత మాత్ర మ్రింగిస్తారు లోపల
జీర్ణకోశంలో గుండా పోతుండగా
అక్కడక్కడ కలిగే పీడనాలు,
కండరాల సంకోచాల వల్ల కలిగే
శబ్దాలను ఈమాత్రలో బాటరీతో
పనిచేసే ప్రసారక యంత్రం ప్రసా
రం చేస్తుంది బయట రోగి శరీరా
నికి అనించి పెట్టే స్పర్శిని పరికరం
ఈశబ్దాలను స్వీకరిస్తుంది ఈరకమైన
రోగ పరిశీలనా పద్ధతివల్ల వైద్యులు
రోగికి ఎలాంటి బాధ లేకుండా
మామూలు అవయవాల క్రమ కలా
పానికి ఎటువంటి అవరోధమూ కలి
గించకుండానే రోగి లోపలి అవయ
వాలను పరిశీలించ గలుగుతారు. జీర్ణ
కోశానికి సంబంధించిన వ్యాధులను
పరిశీలించటంలో ఈ 'రేడియో
మాత్ర' పరిశోధక సాధనంగా ఉపక
రించే అవకాశం కనబడుతున్నది.
బహుశా ఈ వ్యాధులకు చికిత్స చేయ
టంలో కూడా అది పనికిరావచ్చు
ముఖ్యంగా ఇతర విశాల పరిశీలనకు
బొత్తిగా అంతు చిక్కకుండా ఉండే
కాలంలో పడిపార్శ్వాన వచ్చే
జబ్బుల విషయంలో ఇది బాగా ఉప
కరించే అవకాశం ఉన్నది. జీర్ణకో
శంలో అడ్డుంచేరటం, జ్వరం వంటి
వాటినికూడా ఈ రేడియో పద్ధతిని
పరిశీలించవచ్చును.

ఈ 'రేడియో మాత్ర' అంటే
ఒక ప్లాస్టిక్ కాప్సూల్ ఉంటుంది
దానికి ఒక చివరను పీకన గ్రానాక
శక్తి (ట్రాన్సిస్టర్ సెన్సిటివ్) గల రబ్బరు
దయాఫ్రమ్ ఉంటుంది ఈకాప్సూల్
మధ్య ఒక చిన్న ట్రాన్సిస్టర్ అనలే
టర్ ఉంటుంది- పీడనాలలో ఉన్న
కొద్ది మార్పులను సైతం చూపగలిగి
నంత సూక్ష్మ గ్రాహకశక్తి దీనికి
ఉంటుంది. ఆ మార్పులనుబట్టి దాని
కంపనపు రేటు మారుతుంటుంది. ఈ
కాప్సూల్ జీర్ణకోశంలో గుండా
పయనిస్తున్నప్పుడు కంపనంలో
మార్పులు రావడం ద్వారా అది
సమాచారాన్ని అందచేస్తూ పోతుం
టుంది. దీనిని బయట కొన్ని అడు
గుల దూరంలో రేడియోపెట్టి దాని
ద్వారా వినవచ్చు ఈ రేడియో
మాత్రను ప్రస్తుతం న్యూయార్కు
పెటిరన్సు అడ్మినిస్ట్రేషన్ ఆసుపత్రిలో
పరిశీలన జరుపుతున్నారు. ఈక్రొత్త
సాధనాన్ని వీరేరాక్‌ఫెల్లర్ సంస్థ,
రేడియో కార్పొరేషన్ ఆఫ్ అమె
రికా అనే సంస్థలతో కలసి తయారు
చేశారు

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఉప ఎన్నిక

న్యూఢిల్లీ, జూన్ 11

శ్రీ ఎం శక్తవత్సలం మద్రాసు
శాసనసభకు ఎన్నిక అవడం కార
ణంగా ఎగువసభలో ఏర్పడిన కాళీ
స్థానాన్ని భర్తీ చేయడానికి 1957
జూలై 12 వ తేదీలోగా ఉపఎన్నిక
జరుగుతుంది.

అభ్యర్థిపత్రాలు దాఖలు చేయ
డానికి ఆఖరుతేదీ జూన్ 18, వాటి
పరిశీలన జూన్ 20, ఉపసంహరణకు
గడువు జూన్ 24, అవసరమయితే
పోలింగ్ జరిగేతేదీ జూలై 4

తెలంగాణా గ్రామాధికారుల సంఘం

హైదరాబాద్, జూన్ 11

రెవెన్యూమంత్రి కళా వెంకట
రావు గారిని తెలంగాణా గ్రామాధి
కారుల సంఘ ప్రధాన కార్యదర్శి
లక్ష్మీ నరసింహారావు కలసి వారికి
ఈసంఘ రెండవ మహాసభ సందర్భ
ములో ఆమోదింపబడిన తీర్మానాల
అందచేశారు

రెవెన్యూ మంత్రి వీరు తెలిపిన
అంశాల సావధానంగా విని వానిని
గూర్చి ఆలోచింపగలమని తెలిపారు

ఆచార్య రంగా విగ్రహ ప్రతిష్ఠాపన

విజయవాడ, జూన్ 11

ఆచార్య రంగా విగ్రహ ప్రతిష్ఠా
పన మహోత్సవం 23 వ తేది ఆది
వారం సాయంత్రం జరుగును కేంద్ర
జల, విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ యస్ కె పాటిల్‌గారు విగ్రహ
ఆవిష్కరణను జరిపెదరు మహా
సభకు బల్గేరియా జాతీయ నాయ
కులు, అంతర్జాతీయ రైతు కాంగ్రెసు
ప్రధాన కార్యదర్శి డాక్టరు డెమి
ట్రోవు అధ్యక్షత వహించుటకు అంగీ
కరించారని రైతు బాంధవుని విగ్రహ
ప్రతిష్ఠాపన మహోత్సవం జయప్ర
దంగా జరుపుటకు యావన్మంది
ప్రజలు, భజన సమాజములవారు
వేలాదిగా ఉత్సవ కార్యక్రమంలో
పాల్గొనగలరు అని ఈసందర్భంలో
ఏర్పరచబడిన కమిటీ కార్యదర్శి
తెలుపుతున్నారు.

గత 30 సంవత్సరములుగా రైతు
ఉద్యమంలో రైతు బాంధవుని నాయ
కత్వంలో విశ్వాసం కలిగి ప్రభుత్వ,
జమా, యినాం, రైతు పోరాట
ములలో పాల్గొని అనేక నష్టకష్టములు
లకు గురియై, త్యాగాలు జేసి రైతు
లలో చైతన్యం గలిగించిన రైతు-
కూలీ యోధుల సన్మానించడం
కూడా గౌరవప్రదమైన, అవసర
మైన విషయంగా భావించబడినది.

గాన పై ఉద్యమాలలో రిటైరు
అయినవారిని ప్రస్తుతం జిల్లాలవారీ
రైతు సమ్మేళనంలో కృషి చేయ
చున్న వారు యీ మహోత్సవ
ము లో పాల్గొన అభ్యర్థింపవలెనని
కోరబడుచున్నది.

ఫ్రెంచి మంత్రివర్గ నిష్క్రాంతి

పారిస్, జూన్ 11

నూతనముగా నియమింపబడిన
ఫ్రెంచిప్రధాని మారిస్ బోర్జస్ మొనరీ
తన మంత్రిమండలిని ఏర్పరచిన ఎలె
నేటి ఉదయం ప్రకటించారు మూడు
వారాలనుండి ఫ్రెంచిమంత్రివర్గనిష్క్రాం
తి ప్రతిష్టంభనకొనసాగుతూనే ఉన్నది-
పత్రికా ప్రతినిధులతో మాట్లాడు
తూ మొనరీ మంత్రివర్గం- 14 గురు
సభ్యులతో కూడుకొని ఉండగలదని
స్టేట్ సెక్రటరీలు తరువాత నియ
మింపబడగలరని తెలిపారు.

ఈ మంత్రివర్గంలో క్రిశ్చియన్
డీమోక్రాట్ (సోషలిస్టు) తిరిగి తీసుకోబడి
నాడు, ఈతనికి విదేశాంగ వ్యవహా
రాలు ఇవ్వబడినవి. యింకా ఆర్థిక
శాఖ ఫిలిక్స్ గైలార్డుకు, హోంశాఖ
గిల్బర్టు జాక్వెకు, రక్షణశాఖ ఆంద్రే
మోరిస్‌కు ఇవ్వబడినవి

అస్సాంలో ఖనిజ తైలంకోసం అన్వేషణ

న్యూఢిల్లీ, జూన్ 11

తైల, సహజ వాయు వ్యవహార
సంఘంవారు విదేశ చమురు వ్యాపార
సంస్థలకి కలులుకిచ్చిన ప్రాంతాలు
కాకుండా ఇతర చోట్లలలో, ఖనిజ
తైలంకోసం భూగర్భ పరిశోధనలు
జరుపుతారు సంఘంయొక్క భూ
భౌతిక శాఖ డైరెక్టరు శ్రీ డాక్టర్
రామచంద్రరావు అందుకు అధికా
రులతో పని ప్రారంభించడానికి అ
ప్రాంతాలకు బయలు దేరుతున్నారు.

డెహరాడూన్‌లో జరిగిన సమావే
శంలో ఈ నిర్ణయం జరిగింది. కేంద్ర,
గని, చమురు శాఖ మంత్రి, చమురు,
సహజ వాయు వ్యవహార సంఘం
అధ్యక్షుడు అయిన శ్రీ కె డి
మాలవియా అధ్యక్షత వహించారు.

ఇండో-స్టాన్‌వాక్ ప్రాజెక్టు
ఖనిజ తైలంకోసం డిల్లీ గుండా సాగి
స్తున్న పశ్చిమ బెంగాలు ప్రాంతా
లకి పరిశీలనార్థం కొందరు అధికారు
లను పంపడానికి కూడా నిర్ణయించ
బడింది

సమావేశం, గంగా లోయలో
జరపబోయే పరిశీలనా కార్యక్రమం
సిద్ధం చేసుకుని ప్రభుత్వానుంచి మం
జూరుకోసం ఎదురు చూస్తోంది
కొలంబో ప్రణాళిక ప్రకారం కెనడా
నిపుణులు క్రిందటి సంవత్సరం విమా
నాల మీదనుంచి యీ ప్రాంతంలో
పరిశీలన జరిపారు

నిబ్బంది, అవసర పరికరాల
గురించిన ఇతర విషయాలపైనకూడా
చర్చలు జరిగాయి.

ప్రజల ఆర్థిక పరిస్థితులు బాగుపడాలి

పి ఎస్. పి. నాయకుల ఉద్బోధ

నర్సాపురం, జూన్ 10

ఈనుధ్య ప్రజా సోషలిస్టు పార్టీల
ఆత్మీయ సమావేశం నర్సాపురంలో పెద్ద
బహిరంగసభ జరిగింది సభకు శ్రీ
కె యస్ శాస్త్రిగారు అధ్యక్షత
వహించారు శ్రీ జి సి కొండయ్య,
శ్రీ కాటకొండ నర్సింహారెడ్డిగార్లను
సభ్యాక్షులు పరిచయము చేశారు

జి సి కొండయ్యగారు ఉపన్యా
సిస్తూ స్వరాజ్యము రాకముందు దేశ
ములో యుండిన వివిధ పన్నులు,
బజారు సరకుల ధరలు గత పదిసంవ
త్సరాల స్వరాజ్య పరిపాలనలో
పరుసన పెరిగిన జానారకాల
పన్నులు వీటి భరితంగా నిత్యం
పెరిగిపోతున్న జీవితావసర సరకుల
ధరలు రెండవవైపు పన్నుల పెంప
కం, ధరల పెరుగుదలతో సామాన్య
ప్రజ బాధలు పెరిగిపోతున్నవని
దీనినిబట్టి ఈ పరిపాలనలో అభివృద్ధి
చెందుతున్నామో లేదో గ్రహించా
లని అన్నారు

అధిక సంఖ్యాక ప్రజల ఆదా
యము పెంచలేని ప్రణాళికలు
సామాన్యులపై పన్నుల భార
మును తగ్గించలేని పథకాలు, జీవి
తావసర వస్తువులు విరివిగా ఉత్పత్తి
చేసి చవకధరల కందేలా చూడలేని
నీటిపనులు చేశాన్ని ఎన్నడూ అభి
వృద్ధి చేయలేవన్నారు దేశమంటే
మనుషులు అని తెలిపారు

కాటకొండ నర్సింహారెడ్డి గారు
నేటి పంచవర్ష ప్రణాళికలు వాటి
వలన దేశంలో ఏర్పడుతున్న పరిస్థి
తిని వివరించారు.

మచ్చబొల్లారం హరిజన మండలి

సహకార మంత్రిచే ప్రారంభోత్సవం

సికింద్రాబాద్, జూన్ 11

సహకార మంత్రి నవాబ్ మొహిది
నవాజ్ జంగ్ నిన్న మచ్చ బొల్లారం
హరిజన మండలికి ప్రారంభోత్సవం
చేశారు సాంఘిక సంక్షేమ కార్మిక
మంత్రి డి సంజీవయ్య కూర్మయ్య
ఎం-ఎల్-ఎ, వి రామారావు ఎం-
ఎల్-ఎ సాంఘిక సంక్షేమ డైరెక్టర్
యాగంటి ఈప్రారంభోత్సవ కార్య
క్రమాలలో పాల్గొన్నారు

మండలి అధ్యక్షులు శ్రీయుతి కమ
లమ్మ మైసూర్ ఎగువ శాసనసభ
మాజీ సభ్యురాలు తమ నివేదికలో
ఒక సంవత్సరంనుండి కృషిచేస్తున్నా
మండలిని కాము సహకార చట్టం
క్రింద రిజిస్టరు చేయింపలేకపోయినా
మని తెలిపారు

చర్మపరిశ్రమ అభివృద్ధికి మండలి
కార్యక్రమాలకు తమ సంపూర్ణ సహ
కారాన్ని ఇవ్వగలమని ఇద్దరు
మంత్రులు హామీ ఇచ్చారు.

పూనాలో టీ వాడకం

ఇండియా టీ బోర్డువారి సర్వే

పూనా, జూన్ 11

ఇండియా టీ బోర్డు పూనాలో
జరిపిన సర్వేనుబట్టి పూనా పట్టా
లందు 92 శాతము తేనీరు త్రాగుటకు
అలవాటుపడి ఉన్నారని స్పష్టమై
నది.

ఇంత అధిక భాగము తేనీరు సేవిం
చుట పూనాయొక్క ప్రత్యేకత సర్వే
చేయబడిన కుటుంబాలలో వ్యక్తి
ఒక్కంటికి సుమారు 27 పౌండ్ల
తేయాకు ఖర్చుకాగలదని అనగా
కుటుంబం ఒకొక్కంటి సగటున 15.6
పౌండ్ల తేయాకు వాడగలదని తేలి
నది

ఈసర్వేలో పరిశీలించిన అంశాలు
గూడా తేలినవి 3236 కుటుంబాలు
విచారింపబడగా అందు అక్షరాస్యుల
శాతము 103 అని తేలినది రోజు
వారీ పత్రికలు చదివేవారి శాతము
64 6

శ్రీ జె బి. కుత్యాలరావు

ఎం. ఎల్ ఎ. తేరళ గవర్నర్
డాక్టర్ బి. రామకృష్ణారావు గౌర
వార్థం 12 వ తేదీ సాయంత్రం
5 30 గంటలకు తమ ఇంట విందు
ఇస్తున్నారు

శీతజ్వర నివారణ ప్రక్రియ

హైదరాబాద్, జూన్ 11

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహా
మండలి వైజ్ఞానిక శాఖా కార్యదర్శి
వైద్య శ్రీ పరశాళవంద్ర శతకర్ణిగారు
శీతజ్వర వ్యాప్తిని అరికట్టి ప్రజల
నారోగ్యవంతులుగా నుండగలుగు
ఔషధయోగమును ప్రకటిస్తున్నారు
దీనిని ఉపయోగించిన యడల కేవ
ఆ గ్నే యా శి యా దేశములందు
పెచ్చరిల్లిన యీ వ్యాధిని అదుపు
లోకి తేవడం సాధ్యమేనని తెలుపు
తున్నారు-

ఆవు పాలు గాని, లేక మేక
పాలుగాని 1/2 పౌను అనగా 20
తులములు గైకొని అందు పిప్పళ్ళ
చూర్ణము మూడు తులములును చేని,
కాది- జల్లారిన పిమ్మట ఆ పాలను
3 ఔన్సులను గైకొని అందు 1వ్వర
ఔన్సు తేన కలిపి రోజుకు మూడు
సార్లు గైకొనిన శీత జ్వరం సోకనే
సోకదు- సోకినవిదవ బాడిన వెంటనే
తగ్గును చిన్న బిడ్డలకు 1 ఔన్సు
పాలు 1/3 ఔన్సు తేన వంతునకలిపి
యియ్యవలయును-

దీనిని శీత జ్వరము వ్యాప్తిలో
నున్న ప్రాంతములవారు వాడుక
చేసుకొనిన యెంతటి తీవ్ర సాంక్రా
మిక తత్వము గల శీత జ్వర
మైనను నిరోధింపబడును-ప్రజలెల్లరూ
దీనిని వాడుక చేయ కోరబడు
చున్నారు-

అఫ్గాన్ ప్రభుత్వ విదేశాంగ విధానం

తాటస్థ్యంలో మార్పులేదని వివరణ

క్రొత్త ఢిల్లీ, జూన్ 11

అఫ్గాన్ విదేశాంగ వ్యవహారాల
మంత్రి ఈ మధ్య కరాచినుండి వెళ్ళి
వచ్చి డాన్ పత్రిక అఫ్గాన్ ప్రభుత్వం
తన తటస్థ విధానాన్ని మార్చుకొన్నది
అని ప్రచురించిన వార్తపై ఇలా
వ్యాఖ్యానించారు.

ఈ పత్రిక ప్రచురించిన వార్త
నిరాధారము అసత్యము. అఫ్గాన్
ప్రభుత్వం తన తటస్థ విధానాన్ని
ఏ మాత్రం మార్చుకొనలేదు అఫ్గాన్
ప్రజల శాంతియుత వాంఛలకు ఈ
విధానం అనుగుణ్యమైనది; సాంప్ర
దాయకమైనది. వ్యక్తుల ప్రభావం
లేక మారుతున్న పరిస్థితులకు
స్పందింపదగినదైన ఈ విధానం మా
దే.

"గ్రామాలను స్వయం సమృద్ధం చేయండి"

రక్షణ శాఖ ఉపమంత్రి ఉద్బోధ

న్యూఢిల్లీ, జూన్ 11

ధనాన్ని సంపాదించడం ద్వారా
కంటే ప్రతి పౌరుడూ ప్రమించి
క



ది దక్కన్ ఫ్లోర్ మిల్స్
లిమిటెడ్
బోరంగాబాద్

సుజి, రవ్వ మరియు దక్కన్ ఆట
మంచిరకపు తయారుచేయువారు
బేకరీలు & స్వీట్సు లకు
నాణ్యమైన మంచి మైదా

అమ్మకపు ఏజంట్లు
కె. ఎస్. మహేందర్‌సింగ్
ముక్తియార్‌గంజ్, హైదరాబాద్
కె. వి. తిమ్మయ్యశెట్టి. ఇద్రిస్ & కో.
కర్నూల్ గంజ్‌రోడ్, నిజామాబాద్

నేటి రాత్రి 10 వ మహా తీరవారము నేటి రాత్రి

అంజలి పిక్చర్స్
"సువర్ణసుందరి" [తెలుగు]
రాగిణి అంజలి, నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, గిరిజ, సూర్యకళ, గుమ్మడి

కమల్ హైదరాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్.
రాజరాజేశ్వరి వరంగల్. ప్రభాత్ నిజామాబాదు. హనుమాన్ రాయచూర్. ప్రభాత్ ఖమ్మం
చ మియారిలీజ్.

OLIDAY THIS SUMMER IN
Kashmir
CONCESSIONAL RETURN TICKETS ARE NOW OFFERED



ఈ క్రింది పేర్కొనబడిన స్థానములకు మధ్య ప్రయాణము చేయుచుండు ప్రయాణికులకు సెంట్రల్ - వెస్ట్రన్ రైల్వేస్ రూట్ - వియా - రోడ్ అండ్ రైల్ - వియా - ఎయిర్ రూటులను బట్టి ఒకటి, రెండవ తరగతులకు 1½ సింగిల్ చార్జీపైను, మూడవ తరగతికి 1½ సింగిల్ చార్జీపైను రిటర్న్ ప్రయాణ టికెట్లు పొందగలరు. ఇవిగాక పూర్తి టికెట్ - శ్రీనగర్ మధ్యరోడ్ ప్రయాణమునకు రు. 27/- అయ్యి, విమానపు ప్రయాణమునకు రు. 76/- అయ్యి అధికము.

పెంట్రల్ రైల్వే స్టేషన్లు:		వెస్టరన్ రైల్వే స్టేషన్లు:	
బాంబే వి.టి.	భీగంపేట	బాంబే సెంట్రల్, అంధేరి, బోరివలి, పర్సిగేట్, బాంబే.	
జైపుర్	హైదరాబాద్ (వి).		
దాదర్	అహ్మదాబాద్	బాంబే సెంట్రల్	జైపూర్
పూనా	గ్వాలియర్	సూరత్	రాజకోట్
నాగపూర్	భోపాల్	బరోడా	జామ్‌నగర్
జబల్‌పూర్	జలావూర్	అహ్మదాబాద్	అజ్మీర్
అగ్రాఫోర్ట్	సాగర్	భావనగర్	ఆగడ్పూర్
రాజాఖండి	కర్నూల్ రోడ్	కల్యాణ్	మహేశ్వర్
ఆగ్రాసిటీ	దతియా	ఇండోర్	

టికెట్లు 1957 సం॥ అక్టోబరు 31 వ తేదీ వరకు అర్హమైనవి. మరియు ప్రయాణము ప్రారంభించిన తేదీ నుండి 3 మాసములలోగా తిరుగు ప్రయాణము పూర్తి చేయవలెను.

పిల్లలకు - రైలు, విమానపు ప్రయాణములకు అర్ధ చార్జీలు మరియు రోడ్ ప్రయాణమునకు పూర్తి రాయితీ చార్జీలు.

కాశ్మీర్ సందర్శించు దలచిన వారందరూ కాశ్మీరులో ప్రవేశించుటకుగాను కావలసిన అనుమతి పత్రమునకై జిల్లా మేజిస్ట్రేటు నుండిగాని, అందుకు నియమించిన అధికారుల నుండిగాని పొందుటకు వారి చిరునామాలు వారి చిరునామాలు చేయకూడదు.

పూర్తి వివరములు సంబంధించిన స్టేషనుమాస్టర్లు నుండి గాని గలవు.

రేడియో

హైదరాబాద్

జూన్ 13, గురువారం

411.0 మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్(రి), కార్యక్రమ వివరణ 7-00 తెలుగు 7-15 వి-ఎస్ ఆనంతరావు వీణ, 7 45 క-వా, 8 00 ఆం వా 8-15 హిం-వా 8-30 వైణ-సత్యనారాయణ్ సితార్, 8 45 మున్నాబాయ్ భజనలు, 9-00 ప్రసారనమాప్తి

మ॥ 12-30 రాగదరి (రి), 12 50 మ-వా, 1 00 మహిళామండలి (ముద్రదానుండి రిలే) 1-30 శాస్త్రీయ సంగీతము 1-45 నాదస్వరం (రి), 1-50 తె వా, 2-00 ప్రసారనమాప్తి

సా॥ 5 30 డి- సుశీల, 5 45 హిందూస్థానీ సంగీత పాఠం, 6-00 స్థానిక ప్రకటనలు, 6 05 ప్రాంతీయ వార్తలు, 6 15 వైణ సత్యనారాయణ్, సితార్, 6-30 గ్రామసీమ (స్త్రీలకు) ఆంధ్రలో బాల కేంద్రాలు ప్రసంగము, గీతావళి (రి), పురాణ కాలక్షేపం, మాటామంతీ, 7 00 తె-వా, 7-15 గ్రామసీమ (పిల్లలకు), ఓరుగల్లు బుర్రకథ, పల్లెపాటలు (రి), విశేషాలేమిటి?, 7 30 హరిజన చేయడం నులుపే దండించే అయ్యవారు ప్రసంగము ఎమ్ సుబ్బారావు, 7-45 శ్రోతలఉత్తరాలకు జవాబులు, 7 50 వైణ సత్యనారాయణ్, సితార్, 8-00 డి- సుశీల, గీతావళి, 8-15 రాగం తానం, పల్లవి ఎం-డి- రామనాథ అయ్యర్ (ముద్రానుండి రిలే), 9-00 ఆం-వా, 9 15 ఉ-వా, 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం, 11 00 ప్రసార సమాప్తి

విజయవాడ

347.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 తుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని (రి), 7-00 తెలుగు వార్తలు 7 15 వి ఎస్ ఆనంతరావు వీణ (హైదరాబాద్ నుండి రిలే) 7 45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8 15 హిం వా, 8 30 ప్రసార సమాప్తి

మ॥ 1 00 మహిళా మండలి (ముద్రానుండి రిలే) 1-30 గానసుధ (రి), 1- 40 హిం వా, 1-50 తె వా; 2 00 పి వెంకటరామశర్మ 2-30 ప్రసార సమాప్తి

సా॥ 5-30 బలిజేపల్లి రామకృష్ణ 6-00 స్థానిక ప్రకటనలు, వాతావరణము 6 05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? ఉప శాస్త్రీయ సంగీతం వ్యవసాయ గోష్ఠి వాద్యబృందము అంటరానితనము; ప్రజల సహకారము ప్రసంగము డి. రాజారామ్ 7 00 తె. వా, 7 15 గ్రామస్థుల కార్యక్రమము గీతావళి వైశాఖదేవి 7-30 హరిజన చేయడం నులుపే దండించే అయ్యవారు ప్రసంగము (హైదరాబాద్ నుండి రిలే) 7-45 ఎ బి ఆర్ వాద్యబృందము 8 00 ఆంధ్రదేశపు జానపద గీతాలు 8 15 రాగం తానం, పల్లవి ఎమ్ డి రామనాథ అయ్యర్ (ముద్రానుండి రిలే) 9-00 ఆం వా, 9-15 గీతావళి వైశాఖదేవి 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము 11 00 ప్రసార సమాప్తి.

మోటారు స్పీటు ఎగుమతి

న్యూఢిల్లీ, జూన్ 11

భారతదేశం లో 1956 లో పెట్రోలు ఉత్పత్తుల నరఫరా పరిస్థితి చక్కబడింది. సమీక్షా కాలంలో భారతదేశం 80,785 టన్నుల మోటారు స్పిరిటును, 2,48,552 టన్నుల ఇంధన తైలాన్ని విదేశాలకు ఎగుమతి చేయగలిగింది

ఇవి భారతదేశపు అవసరాలను మించి ఉత్పత్తి అయ్యాయి ప్రస్తుతమున దేశానికి 43 లక్షల టన్నుల పెట్రోలు ఎగుమతులు అవసరమౌతున్నాయి.

వాడపల్లి వ్యవహారము

గుబ్బా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంట్
టెలిఫోన్ నం. 4941
(కల్దారు రేట్లు)
హయిద్రాబాద్, 11-6-56

120 శేర్ల పల్లా ఒక్కంటికి	
దొడ్డుబియ్యం	51-0 0 54-0-0
నాంబర్లు కొ॥	55-0 0 58-8 0
సాంబర్లు కొ॥	66 8 0 69 0 0
నూకలు	39 8-0 43 0-0
వరంగల్ సాం॥కొ॥	70 0 0 72-0-0
కందులు పెద్దవి	46-0 0
కందులు చిన్నవి	43 0 0 44-4-0
మినుములు	66-8 0
పెసలు	43-4-0
బెల్లం	35 0-0 43-0 0
తెల్లజొన్నలు	44 0-0 52-0-0
పచ్చజొన్నలు	41 8 0 42-8 0
మిరపకాయలు	120 0 0 175-0-0
పసుపు	41-0-0 48-0-0
పెసళ్ళు	48 0-0 49-0-0
ఉల్లిగడ్డ కొత్తది	18-0 0 22 0 0
చింతపండు కొత్తది	34-0 0 43 0 0
తెల్లనువ్వులు	100 0 0 120 0 0
బోధన్ శక్కర (నం॥ 13)	104 0-0
పెద్దకందిపప్పు	62 0 0
చిన్నకందిపప్పు	57-0 0 60 0 0
శనగపప్పు	51 0 0 52 0 0
పెసరపప్పు	64 0 0 68 0 0
మినుపప్పు	90 0 0 93 0 0
లంకపిండి	50 0 0 52 0 0
పులుపలు	25 12 0
ఆముదాలు	
12 శేర్ల మణుము	
అల్లం	2 0 0 2 4 0
యెల్లిగడ్డ	5 0 0 6 8-0
పల్కూనూనె	17 0 0
ఆలుగడ్డ	4-0 0 4-6-0
40 శేర్ల మణుము	
నెయ్యి	120-0-0 130 0 0

ఈ వ్యవహారం యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

భూదానోద్యమానికి తెలంగాణ జ్యోతి

తెలుగువారి బాధ్యతనుగూర్చి ఆచార్య వినోబాజీ ఉద్ఘాటన

హైదరాబాదు, జూన్ 11

దక్షిణ భారతానికి సంబంధించిన కర్నాటక, ఆంధ్ర, తమిళనాడు భూదాన కార్యకర్తల సమావేశములో సంభాషించుతూ ఆచార్య వినోబాజీ తెలుగువారి బాధ్యత గురించి కొలడీ సర్వోదయ సమ్మేళనంలో యీ క్రింది విధముగ నుడివిరి

'ఇప్పటికి నా దృష్టి తెలంగాణ ప్రాంతముపైపుగలదు ఆశోహణా కార్యక్రమము అచ్చటినుంచే ఆరంభమై భారతదేశ మంతటికివ్యాపించినది కాని అచ్చటప్రగతి కుంఠితమగుచున్నది సాహిత్య ప్రచారముమొదలగు పని కొంత జరుగుచున్నను, కార్యక్రమములో ముందతయే కానవచ్చుచున్నది కాబట్టి అచ్చటి కార్యకర్తలుకలసి ఏకమై శ్రద్ధతో పనిచేయవలయునని కోరుచున్నాను'

'ఆంధ్రప్రాంతం భూదానకార్యకర్తల్లో వైమనస్యములు గలవు ఆంధ్రప్రదేశము కూరుల ప్రాంతము కాబట్టి వారిమధ్య పరస్పరం అవిశ్వాసము ఉంటూఉన్నది ఇది నాస్తికుల లక్షణమా లేక ఆస్తికులదా? చెప్పుటకు కఠినముగ ఉన్నది కాని ఇది అవలక్షణమని మాత్రము చెప్పగలను ఇందువల్ల నాస్తికులేక ఆస్తిక తత్వజ్ఞానము అనుభవానికి రావడము లేదు ప్రాచీన కాలములో కపిల మహాముని నాస్తికులలో శిరోభూషణుడు. శుకుడు వ్యాసుడు, మొదలగు మహాపురుషులు ఆస్తికులు కాబట్టి ఆస్తికులము నాస్తికులమని మన మధ్య అవిశ్వాసంగ ఉండటము ఉపయుక్తముకాదు

'సమ్మిళితమగుఆంధ్రప్రదేశములో తెలంగాణా వారి బాధ్యత చాలా అధికమైందని రెండవ విషయంగ నేను చెప్పదలచుకున్నాను — తెలంగాణా వాసులు తమ 7, 8 జిల్లాలలో భూదానమన్యము పరిష్కారము చేసుకుంటే దాని ప్రభావముమిగిలాంధ్రపై పడుతుంది. ఇటుల కాకపోతే భూదానమన్య గురించి ఆంధ్ర ప్రాంతం వారి వైనకపట్టు ప్రభావము తెలంగాణాపై పడుతుంది. తెలుగువారు ఉదారులు తమ ప్రాంతంలో పనిచేయుచున్న కృష్ణ, గోదావరి నదీ జలాలను ఆంధ్ర ప్రాంతానికి పాపాటముగ అందచేస్తున్నారు యీ ఉదారముయొక్క పరంపర తెలంగాణ వాసులకున్నది కాని ఆంధ్ర ప్రాంతంలో కొంతపాటి లోభత్వమే కానవచ్చుచున్నది. వారు ఇప్పటికి సంపాదనలోనే ఉన్నారు పంపకము కుదిరలేదు రెండు, మూడు సంవత్సరములకుముందు లభించిన భూదానము భూములు ఇంతవరకు పంపకము కావడములేదు కాబట్టి అటు ప్రాంతం ప్రకాశము అంతగారాలేదు దానపత్రములు కార్యాలయములో పడియున్నవి కాబట్టి వారిని నేను తెమ్మని తెలంగాణప్రాంతమును తమకుగల ఉత్సాహమును చూపించుమని కోరుచున్నాను మహబూబ్‌నగరము జిల్లానుంచి చేయబడిన రెండు లక్షల యెకరముల భూమి సంకల్పమును శ్రీ పి హన్మంతరావు గారికి జ్ఞాపకముచేసితిని. ఇప్పుడు మహబూబ్‌నగరములోనే ఉంటు ఉన్నామని, ప్రయత్నము చేసెదమని తెలియజేసిరి ఇది శుభ సమాచారము'

మార్చి నెలలో బొగ్గు ఉత్పత్తి

న్యూఢిల్లీ, జూన్ 11

1957 మార్చి నెలలో దేశంలో బొగ్గు ఉత్పత్తి పెరిగింది ఫిబ్రవరి నెలలో 35,20,645 టన్నుల బొగ్గు ఉత్పత్తి కాగా మార్చి నెలలో 36,5-,777 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది ఫిబ్రవరి నెలలో బొగ్గు గనులు 28,50,074 టన్నుల బొగ్గును బజారుకు విడుదల చేయగా మార్చిలో ఆ మొత్తం 32,48,809 టన్నులకు పెరిగింది

మారి నెల ఆఖరుకు బొగ్గుగనుల వద్ద 3,000,133 టన్నుల బొగ్గునిలవ వుంది మార్చి నెలారంభంలో బొగ్గు గనులవద్ద నిలవవున్న బొగ్గు 30,39,961 టన్నులు.

శిక్షానంతర సంస్కరణ

అధ్యక్షుల నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 11

శిక్షానంతర సంస్కరణ కార్యక్రమాలను నిర్వహించడంలో శిక్షణ యిచ్చేందుకు 20 మంది అభ్యర్థులను సాంఘిక నైతిక పారిశుద్ధ్య కార్యక్రమాలలో శిక్షణ పొందేందుకు 26 మంది అభ్యర్థినులను కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ నిర్ణయించినది

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ నిర్వహిస్తున్న ఈవసకంక్రింద ఢిల్లీ సాంఘిక సేవా పాఠశాలల్లో శిక్షానంతర కార్యక్రమాల నిర్వహణలోనూ మద్రాసు సాంఘికసేవా పాఠశాలలో సాంఘిక నైతిక పారిశుద్ధ్య కార్యక్రమాలలోను ఈ అభ్యర్థులకు శిక్షణ గరపబడుతుంది శిక్షణ కాలం ఒక సంవత్సరం

శిక్షణ పూర్తి అయిన తరువాత వీరిని రాష్ట్ర శరణాలయాలల్లోను, జిల్లా శరణాలయాలలోను అధికారులుగా నియమిస్తారు. ఈశిక్షణకు ఎంచుకోబడిన అభ్యర్థులకు లేఖలద్వారా తెలియజేయబడుతుంది

గుంటూరు జిల్లా గ్రంథాలయ మహాసభలు

కొలకలూరు, జూన్ 11

26 వ గుంటూరు జిల్లా గ్రంథాలయ మహాసభలు, తెనాలి తాలూకా, కొలకలూరు గ్రామములో 14 6-57 వ తేదీ శుక్రవారము న మహాపాధ్యాయ, సాహిత్యాచార్య, కవీంద్ర శ్రీ తల్లావజ్ఝల శివశంకర స్వాముల వారి అధ్యక్షతన జరుగును

జోగిపేటలో పారిశుద్ధ్యం

జోగిపేట, జూన్ 10

జోగిపేట అందోల్ తాలూకా కేంద్ర స్థలమేగాక మెదకు జిల్లా లోగల గొప్పవర్తక కేంద్రము, సుమారు 7-8 వేల జన సంఖ్యగల ఈ గ్రామంలో మురికి కాల్వల స్థితి అధ్వాన్నంగా వున్నది [illegible] కట్టబడిన కాలువలు [illegible] గృహముల దాపున తీయబడిన కాలువల గుండా ప్రవహించే మురికి నీరు కాలువలు నుంచి స్థితిలో లేక గ్రామపు అన్ని వీధులలో మురికి నీళ్ళ గుండమలు నదులు దుర్వాసనతో నిండియుండును రోడ్లపై ప్రక్కన వుండబడే కాలవలలో గూడ నీరు సాఫీగా ప్రవహించదు ఇక్కడి మున్సిపాలిటీ, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా భూగర్భ మురికి కాల్వలు నొనర్చుటకు వీధి వీధికి దారులు శుభ్రపరచుటకు, మురికి కాలువలు కట్టించుటకు వీధులలో విద్యుద్దీపములు వెలిగించుటకు గ్రామంలోని ప్రజలు బాధపడుచున్న సమస్యలలో పురిటి దొడ్లు మొదలగునవి చేయుటకు తీర్మానించినను, మున్సిపాలిటీలో సుమారు 40 వేల రూపాయలు శిలకవున్నను పై అధికారులు 3 సంవత్సరంలనుండి గూడ ఏమాత్రం శ్రద్ధతీసుకొననందున ప్రజలు అక్కడ ఇబ్బందులకు లోనవుచున్నారు ఇదే విధంగా ఇంకా కొన్ని దినములు గడచిన గ్రామంలో అనారోగ్యం ప్రబలే స్థితులు కనుపించుచున్నవి గ్రామ ప్రజలపై పన్నుల భారం పూర్వం కంటె కొంత మించిన సౌకర్యాలు మాత్రం నన్నగిల్లినవి అక్కడక్కడ రోడ్లపై దీపాలు తప్ప వీధులలో కటిక చీకటి ఆవరించి వుండును రాత్రులలో తిరుగుట అతికష్టమైనది తిరిగినను మధ్య మధ్యన మురికి నదులతో పాద పాపక్షాళనం మాత్రం తప్పదు.

(ఒ వి)

గంగపుత్ర సంఘ మహాసభ

హైదరాబాద్, జూన్ 11

గంగపుత్ర సంఘ మహాసభ 19, 20 21 తేదీలలో జరుగగలదు ఇందుకు ఆహ్వాన సంఘం వారు తమ ప్రియతమాలు చేయుచున్నారు ఈ సభలకు అన్ని ప్రాంతాల ప్రతినిధులు ఆహ్వానింపబడుతున్నారు

ప్లానింగ్ డెవలప్‌మెంటు అసిస్టెంటు సెక్రటరీ

హైదరాబాద్, జూన్ 11

ప్లానింగు మరియు డెవలప్‌మెంటు శాఖ అసిస్టెంటు సెక్రటరీగా డిప్యూటీ కలక్టర్ ఎన్ నారాయణ స్వామి నియమింపబడినారు

ఉపాధ్యాయుల పరిస్థితుల అభివృద్ధి

అప్పుడే దేశం వాస్తవంగా అభివృద్ధిగాంచినట్టు
శ్రీ వి. శేషయ్య

హైదరాబాదు, జూన్ 11

అఖిల భారత పాఠశాల ఉపాధ్యాయుల ఫెడరేషన్ ఉపాధ్యక్షులు వి శేషయ్య ఢిల్లీనుండి హైదరాబాదుకు తిరిగి మొన్నవచ్చారు ఢిల్లీలో వీరు భారతప్రభుత్వ విద్యామంత్రాంగ ఉపమంత్రి శ్రీమాలీ ఫెడరేషన్ ప్రతినిధివర్గ నాయకులనిగాకలసి ఉపాధ్యాయుల ఇబ్బందులను సమస్యలను వారికి వివరించారు

తెలంగాణా ఉపాధ్యాయులను గూర్చి వీరు కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రికి వీరిచేతనాలు ఆంధ్రస్కూళ్ళకు తగ్గించిన చాలా నష్టం కలుగగలదని ఉపాధ్యాయులపరిస్థితి అభివృద్ధి పరచబడనిది గొప్పగా చెప్పబడే మాటలన్నీ ప్రయోజన శూన్యములే నని తెలంగాణా ఉపాధ్యాయుల రక్షణల గూర్చి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్‌పై గొప్ప వివరణల కోరారు

ప్రేమదు పదార్థం వల్ల ఒకరి మృతి

హైదరాబాద్, జూన్ 11

ఒక ముస్లిం వివాహంలో బాణసంచాలు వాడటంవల్ల ఆ పెండ్లికి వచ్చిన అతిథులలో ఒకరు ప్రమాదానికి లోనయి మృతి చెందారు అతని పేరు షేక్ మౌలా షేక్ మౌలా ఎడమచేతిలో ఒక ప్రేమదు పదార్థాన్ని పట్టుకొని దానికి నిప్పంటించగా ప్రేలి బాగా గాయపడినాడు తర్వాత అతను పిఠాపురం ఆస్పత్రిలో చేర్చబడగా గాయాలకు లోనయి మరణించాడు

కంటోన్మెంటు ప్రాంతపు హరిజన బస్తీలు

కార్మిక మంత్రిచే పరిశీలన

సికింద్రాబాద్, జూన్ 11

కార్మిక సహకార శాఖల మంత్రి డి- నందీశయ్య సికింద్రాబాదు కంటోన్మెంటు ప్రాంతంలోగల మురికి బస్తీల ఈనెల 7,8 తేదీలలో దర్శించారు శ్రీ వి రామారావు ఎం ఎల్ ఏ కంటోన్మెంటు బోర్డు కార్యదర్శులు ఆకుల రాజయ్య గుప్త మొదలైన వారు కంటోన్మెంటు ప్రాంతంలోగల మురికి బస్తీలను పరిశీలించి వారికి నివేదించారు.

ఈ ప్రాంతంలో వైద్యసదుపాయము అభివృద్ధికి హరిజనులు రు 50 వేల ఖర్చుతో కుట్టుకొన్న ఒక స్కూలును అందజేశారు

శ్రీ వి. బి రాజా పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, జూన్ 11

ప్లానింగ్ మరియు డెవలప్‌మెంట్ మంత్రి వి బి రాజా 3వ తేదీన విజయవాడకు వైగ్రనుపై వెళ్ళి అక్కడి నుండి శ్రీ కాకుళం కర్నూలు అక్కడ జిల్లా ప్లానింగ్ మరియు డెవలప్‌మెంట్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు జిల్లా పంచాయితీ అధ్యక్షులు సమావేశంలో జూన్ 15వ తేదీన పాల్గొంటారు, విశాఖపట్టణం మరునాడు చేస్తారు జూన్ 17న అంకలోయను సందర్శించి హైదరాబాద్‌కు 19వ తేదీన తిరిగి రాగలరు

ప్రముఖ కాంగ్రెస్‌వాది

పి సూర్యప్రకాశరావు గత ఆదివారంనాడు అగ్రరాజ్యాలు జరుపుతున్న అణు బాంబు ప్రయోగాలకు నిరసనగా పదిరోజుల నిరశన దీక్షను పూనారు

రు. 1/-లకు బదులుగా



[illegible] రూపాయలు ఖర్చుపెట్టి [illegible] ఉపయోగించిన [illegible] పెట్టుకుంటున్నవారికి ధృవకారపత్రి మీ పెట్టెలలో ఉండును మరియు వ్యాపారము, లిక్కులు, వివాహము మున్నగు ఇతర అభివృద్ధి కార్యక్రమములు తొంటనే జరిగి తీరును

తపాలా రు 1/15/- అటంకాంబినపత్రి పని చేయవలసిన ఖర్చుకు రు. 3/15/-.

మీ చిరునామా ఇంగ్లీషు పెద్ద అక్షరములలో వ్రాయండి.

MAHAMUNI JOTISH ASHRAM
(G P H) Faridabad (P B)

7 సంయుక్త వారము
మోడరన్ వారి
'పేరంటపు కాపురం'
[తెలుగు]
కా ఎన్-టి-రామారావు, రేలంగి, జగ్గయ్య, జమున, కృష్ణకుమారి, గిరిజ, గుమ్మడి, రమణారెడ్డి,
రీగల్ హైదరాబాదు.
(Jina) పూర్ణా పిక్చర్స్ విడుదల

నేటి రాత్రి నేటి రాత్రి
పొన్నలూరి బ్రదర్స్ వారి
'భాగ్యరేఖ'
తారాగణం జమున, యన్ టి రామారావు, జానకి, రేలంగి, రమణారెడ్డి, సూర్యకాంతం
రహత్ మహల్ ముషీరాబాద్

అమ్మకమునకు
మా వద్ద వివిధ [illegible] ఫ్యాన్లు [illegible] ఉన్నవి [illegible] ధరలు [illegible]
[illegible] అమ్మకమునకు [illegible]
మేనేజరు
గోలకొండ పత్రిక

"మాతృభూమి రక్షణార్థం జీవితం అంకితం చేయండి"

సైనిక కళాశాల స్నాతకోత్సవంలో లెఫ్టినెంట్ జనరల్ థోరట్ ఉద్బోధ

డెహ్రాడూన్, జూన్ 11

"భారత మాత పుత్రులమైన మనం సర్వదా దేశ ప్రతిష్ఠకోసం పాటుపడుతూ అవసరమైతే జీవితాన్ని కూడా అర్పించడం మన-విధిగా ఎంచుకోవాలి" అని శూర్పు సైనిక దళం సైనిక దళవాయి లెఫ్టినెంట్ జనరల్ థోరట్, సైనిక కళాశాల స్నాతకోపన్యాసంలో ఉద్బోధించారు

లెఫ్టినెంట్ జెనరల్ థోరట్ యీ విధంగా ఉపన్యసించారు

"ఏమన్య వుండి, యీవాళ కమిషన్ పొందేవారి ఆనందములో పాల్గొనటానికి నాకు చాలా సంతోషంగా వుంది వారిని ఉజ్వల భవిష్యత్తు కోరుతూ హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన ఇతర విద్యార్థులకు నా మనఃపూర్వక శుభాకాంక్షలు.

ఇవ్వాళటి విన్యాసంలో మీరు కనబరచిన చురుకుదనం, స్థిరత్వం పొల్లుబోకుండా చేసిన డ్రిల్లు చూసి ముగ్ధుడనయ్యాను దీనికి అభినందన పాత్రులు మీరూ మీ బోధనా సిబ్బంది కూడాను

"నేను సైనికుడను కాగలిగాను" అనే అహ్లాదం మీలో ప్రతివారిలోనూ కనిపిస్తోంది మీరు ఈ వ్యాసంగం ఎన్నుకొన్నారు గనుక నిజంగా ఇది గర్వకారణం సైనికుడుగా యీ వ్యాసంగంలో వ్యాపారిలాగ ఎక్కువ ఆర్జన వుండకపోవచ్చు మరికొన్ని వృత్తులకున్న మోజులేకపోవచ్చు కానీ మరి ఏ ఇతర వృత్తిలో లేనిది ఇక్కడ మీకు లభిస్తుంది సైనికదళం మీకు జీతం ఇస్తుంది డబ్బుతో కొనలేని ప్రేమా, ఆప్యాయతా, మీకింద పని చేసేవారి వద్దనుంచి మీరు పొందగల్గుతారు మీరూ మీ నిబ్బందికి వుండే యీ బాంధవ్యం వర్ధిల్లి మిమ్మల్ని ఇంకా దగ్గరకు తీసుకొస్తుంది మృత్యు సమయంలోకూడా మీరు విడిపోరు ఒకరినొకరు అనుకుంటారు మీరు సైనికులయిన విషయం నిజంగా అంత గొప్పది అంత గర్వకారణం, ప్రతి దేశానికి వాటి సైనికదళం వాటికి గర్వకారణమే, కానీ మనం అలా గర్వపడుతున్నామంటే ప్రత్యేక కారణాలున్నాయి ప్రథమంగా, మనది స్వచ్ఛంద సేన, బలవంతంగా మనం ఈ సైన్యంలో చేర్పించబడలేదు ఈ మాట ప్రపంచంలోని చాలా మట్టుకు ఇతర దేశాలు గట్టిగా చెప్పలేవు, రెండవ విషయం, సంకోచం లేకుండా చెప్తున్నా- మనది చెప్పుకోదగ్గదళం రెండు ప్రపంచ యుద్ధాల్లోను, మనకి స్వాతంత్ర్యం వచ్చిన తరువాతకూడా ప్రశంసా పూర్వకంగా పనిచేశాం బాధ్యతా నిర్వహణలో మనకున్న ఆసక్తి ఏమాత్రం తగ్గిపోకుండా కాపాడుకున్నాం ఆ ప్రమాణాన్ని అభివృద్ధిచేసుకున్నాం సైనిక చర్యల్లో అవలంబించే పద్ధతుల్లోనూ నీతి పరులుగానూ పేరు తెచ్చుకున్నాం ఈ చివరి రెండూ కలిపే చెప్పాలి ఎందుకంటే మనం మామూలు సైనికులుగానే కాకుండా "పెద్ద మనుషులు"గా వ్యవహరింపబడాలి, నీతి పరులుగా వుండాలి

త్వరలో మీరు జీతాలు సంపాదిస్తారు, జీవితం అనుభవిస్తారు తమ అభిమానుల సమక్షాన తను ప్రేమించే వారిదగ్గర, పెద్దమనిషి అన్న పదపుడూ హీనకార్యాల కొడిగట్టడన్న విషయం మాత్రం గుర్తుంచుకోండి

ఇంకొక రెండు విషయాలు, మొదటిది- డబ్బు సవ్యంగా ఖర్చుపెట్టడం నేర్చుకోండి మీలో కొంతమంది కలవారింటి నుంచి వచ్చినవారు కాదు, అసందర్భంగా ఖర్చు మొదలిడితే మళ్ళీ మీ తలిదండ్రుల దగ్గర నుంచి సహాయం ఆపేక్షించాల్సిన అవసరం పడుతుంది ఆ శ్మాశి మానంగల ఏ మనిషీ అప్పడగడు యాచించడు, అధికారి పెద్దమనిషీ అయినవాడు అంతకంటే అడగడు రెండవ విషయం- మీవృత్తిని బాగా అర్థం చేసుకోండి వృత్తికి సంబంధించిన ప్రతి విషయం పరిశీలించి అవగాహన చేసుకోండి యుద్ధశాస్త్రం రోజురోజుకూ పురోగమిస్తోంది పురోగమనం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి వెనుకబడితే ప్రయోజకులయిన అధికార్లుగా తయారవలేరు ప్రతిరోజూ అరగంట ఈ విషయంపై శ్రద్ధ చూపండి-చాలు పై పరీక్షలు వెగ్గేందుకు కూడా శ్రద్ధ ఉపయోగిస్తుంది మరొక్క విషయం ఒక ప్రఖ్యాత జనరల్ అన్నట్టు మంచి సైన్యం కావాలంటే సమర్థులైన సైనికులు, మేలిరకం ఆయుధాలు చాలవు, ఘనమైన లక్ష్యం అవసరం, మన లక్ష్యం 'మాతృభూమి గౌరవ ప్రతిష్ఠలు" దీనికోసం మన జీవితాన్ని కూడా అంకితం చేయడానికి సిద్ధంగా వుండటం మన విధి"

భారత సాంఘిక సేవాసంఘం

ఓరియంటేషన్ కోర్సుకు

శ్రీ మెహదీ నవాజ్ జంగ్ ప్రారంభోత్సవం

హైద్రాబాద్, జూన్ 11

సహకార మంత్రి నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ సోషల్ వర్క్ ఓరియంటేషన్ కోర్సుకు ప్రారంభోత్సవం చేశారు

సంఘసేవలోని వివిధ అంశములందు శిక్షణ ఇచ్చుటకై ఈ కోర్సు భారత సాంఘిక సేవాసంఘం హైద్రాబాద్ శాఖవారిచే ప్రారంభింపబడినది, కోర్సు 15 రోజులు చెప్పబడుతుంది 50 మంది స్త్రీ పురుషులు తొలిజట్టులో కలరు సాంఘిక సమస్యలు, బాల నేరములు, ఆరోగ్యము, సాంఘిక విద్య, నేరములు మున్నగు అంశములపై బోధన జరుగుతుంది

శ్రీ మెహదీ నవాజ్ జంగ్ ఈ కోర్సుకు ప్రారంభోత్సవంచేస్తూ మన దేశం నేడు చాలా సాంఘిక సమస్యలను ఎదుర్కొనుచున్నది, వీని పరిష్కారానికి దేశాభివృద్ధిని సాధించుటకు వేలకొలది సాంఘిక కార్యకర్తలు కావాలని, అజ్ఞానం దారిద్ర్యం మున్నగునవి నిర్మూలించడంలో సాంఘిక కార్యకర్తలు అధికంగా తోడ్పడగలరని అన్నారు

ఇంకా వీరు ఇలా తెలిపారు -

జీవన స్థాయి సాంఘిక రంగంలో సాధించిన పురోభివృద్ధినిబట్టి జాతి నాగరికతకు విలువ ఇవ్వబడుతుంది ఈ దృష్టితో మనదేశం వెనుకబడే ఉన్నది శాంతి భద్రతలకు మాత్రమే ప్రభుత్వ బాధ్యతలు నేడు పరిమితమై లేవు ఆ రోజులు పోయినవి మారిన పరిస్థితుల్లో నేడు ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం సంఘసేవ.

డెవలప్ మెంట్ బ్లాకులు

అభివృద్ధి అసంతృప్తి కరమని ఒక ప్రకటన

ఖమ్మం, జూన్ 11

ఖమ్మం జిల్లా కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ వెల్లంపల్లి రామచంద్రయ్యగారు ఇట్లు ప్రకటిస్తున్నారు డెవలప్ మెంటు బ్లాకులు ఏర్పడి ఆయా ఏరియాలలో అభివృద్ధి కరమైన పనులు జరుగుటకు వీలుకలుగుతుందని ఆశించే వారికి, ప్రస్తుతము వాటి కార్యక్రమములను చూస్తుంటే, అవి నిరాశగా మారిపోతుంది ఈ డెవలప్ మెంటు బ్లాకు అధికారులు ఏర్పరిచే కమిటీలలో అర్హులైన సభ్యులు వుండడము లేదు ఏ ఏరియాలకైతే బ్లాకు మంజూరు చేయబడినదో, ఆ ఏరియా వ్యక్తులు కమిటీలలోనికి తీసికోబడటములేదు వారికి ఆ ఏరియా పరిస్థితులు తెలియవు గనుక కమిటీలు సమర్థవంతంగా పని చేయక ఆశించిన లక్ష్యము సిద్ధించడములేదు

బ్లాకులలో నిర్దేశించిన పనులు నిర్వహించుటకు బడ్జెటుకమిటీ ఎక్కువ మంజూరుచేసి, అపనిపూర్తియైన తరువాతగూడా గవర్నమెంటు మండి డబ్బు రావడము లేదు ఈ విధమైన లోటు పాట్లను సరిచేయడము మంచిదిగా భావించవలసి యుంటుంది

పాలేరు సిడి బ్లాకు యైనట్లు తెలుస్తున్నది ఈ బ్లాకు ఏరియాకు సంబంధించి ప్రజలతో సన్నిహితం వున్న వ్యక్తులను కమిటీలలోనికి తీసికొని, సమర్థవంతముగా పనులు నిర్వహించడముద్వారా అభివృద్ధిని సాధించవచ్చునని అభిప్రాయపడుతూ తగిన ఏర్పాట్లను చేయవలసినదిగా ప్రభుత్వం వారిని, అధికారులను కోరడమైనది

ప్రపంచ బ్యాంకు అప్పు

బొంబాయి ప్రాంతానికి ప్రయోజనం

వాషింగ్టన్, జూన్ 11

ప్రపంచ బ్యాంకు ఇండియాకు ఇస్తున్నట్లు ప్రకటించబడిన ఒక అప్పు వల్ల బొంబాయి ప్రాంతానికి ప్రత్యక్ష ప్రయోజనం కలుగనున్నది.

ఈ అప్పు మొత్తం 93,00 000 డాలర్లు ఇది బొంబాయి వద్దగల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రంలో మరొక విద్యుదుత్పాదక యంత్రాన్ని నెలకొల్పడానికి వినియోగించబడుతుంది ఇందువల్ల బొంబాయి ప్రాంతానికి పరిశ్రమలకు ఉపయోగపడే విద్యుచ్ఛక్తి లభిస్తుంది

నేడు ప్రకటించిన ఈ అప్పుతో కలుపుకుని ఇంత వరకు ప్రపంచ బ్యాంకు ఇండియాకు ఇచ్చిన అప్పుల మొత్తం 235 4 మిలియన్ డాలర్లు అయింది

ఈ ట్రాంబే విద్యుత్ యంత్రాగారానికే ప్రపంచ బ్యాంకు 1954 లో 16 2 మిలియన్ల డాలర్లు అప్పుఇచ్చి ఉన్నది ఆయంత్రాగార నిర్మాణానికి రెండు విద్యుదుత్పాదక యంత్రాలను ఏర్పాటు చేయడానికి ఆ మొత్తం ఉపయోగపడింది

ప్రపంచ బ్యాంకు ఇంతవరకు ఇచ్చిన అన్ని అప్పులలోకి పెద్ద మొత్తం అప్పును గత సంవత్సరం బాకా ఉక్కు కంపెనీకి ఇవ్వడం జరిగింది 75 మిలియన్ల ఈ అప్పుకు ఇండియా ప్రభుత్వం హామీ ఉన్నది

బెల్లంపల్లిగని కార్మికుల గృహవసతి

బెల్లంపల్లి, జూన్ 11

సింగరేణి కాలరీస్ వర్కర్సుయూనియన్ బ్రాంచి కార్యదర్శి కె కుమారస్వామి ఇలా తెలుపుచున్నారు

బెల్లంపల్లి కాలరీలో ఆరువేలమంది కార్మికులు పనిచేస్తున్నారు కాని దాదాపు సగంమందికి మాత్రమేఇండ్లు ఉన్నాయి అవికూడా విశాలంగాలేవు గాలి వెల్తురులేని ఒక గదిమాత్రమే వీటిలో ఒకరు నివసించటమే ఎంతో కష్టం ఇక భార్యాపిల్లలుగల కుటుంబం తిప్పలు దేవుడెరుగు కంపెనీవారు రెండేండ్లక్రితం ఒకసారి గూడా ఇండ్లకు సున్నం వేయించరు మరమ్మతులు వెంటవెంట చేయించటంలేదు అన్ని బస్తీలలో ఇండ్లు, పైకప్పు కూలి, వాసాలు పుచ్చి పెంకులు పోయి గోడలు పగిలివున్నాయి చిన్న చిన్న వర్షాలకే కురుస్తున్న ఈఇండ్లు పెద్ద వర్షాలకు పూర్తిగా కూలిపోయేప్రమాదముంది

ఈమధ్య బూడిదగడ్డ బస్తీలో ఒక ఇంటివి పుచ్చుబట్టిన వాసాలుకూలినందున ఇంటలో పడుకొని వున్న పిల్లవాని ప్రాణంపోయేది కొద్దిలో తప్పింది ప్రతి నెల కార్మికులనుండి ఇంటి అద్దెజీతంలోపట్టుకొంటున్నారు గుడిశెలకు గూడా అద్దెపుచ్చుకుంటున్నది కంపెనీ మొన్నటిగాలి, తుఫానువల్ల గుడిశెలపైగడ్డి ఎగిరిపోయింది అనా కంపెనీవారు కనీసం గడ్డినైనా సప్లయిచేయటంలేదు ఇండ్ల రిపేరింగు గురించి, గుడిశెలకు గడ్డి మరియు తడకలగురించి కార్మికులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా లాభం లేకపోయింది

ఎండకాలమంతా కార్మికులు ఎలాగో చెట్లక్రింద, అరుగులమీద కాలంగడిపారు కాని యిప్పుడు వర్షాకాలం నెత్తినవుంది ఇలాంటపుడు కంపెనీవారు ఈవిషయాన్ని గుర్తించకపోవటం చాలాశోచనీయం హిల్ టాప్, బూడిదగడ్డ, చేకుల కన్నాల, హనుమాన్ బస్తీ, ఇంక్లైన్ వగైరా బస్తీలల్లో ఇండ్లస్థితి ప్రమాదంగావుంది వర్షాలు జోరైతే అనేక కుటుంబాల ప్రాణాల కేముప్పువాటిల్లవచ్చు ఇండ్ల విషయమై కార్మికుల్లో చాలా అసంతృప్తివుంది

కార్మికులకు జరుగనున్న ఈప్రమాదాన్ని యిప్పటికైనాగుర్తించి కంపెనీవారు వెంటనే ఇండ్ల మరమ్మతుకు పూనుకోవాలని కోరుతున్నాను

ఆంధ్ర-తెలంగాణా ఉపాధ్యాయుల వేతనాలలో వ్యత్యాసం

ఏనాటికైనా సమన్వయపరచవలసినదేనని విద్యామంత్రి

హైద్రాబాద్ జూన్ 11

ఎలిమెంటరీ పాఠశాలలఉపాధ్యాయుల వేతనాల హెచ్చించుటకై అయ్యే ఖర్చును భరించుటకు ఆర్థిక సహాయాన్ని ఇవ్వవలసినదిగా కేంద్రాన్ని, ఆర్థిక కమీషన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరినదని విద్యామంత్రి ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు-

భారతప్రభుత్వం చేసిన సిఫారసులకు అనుగుణ్యంగా ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయుల వేతనాల హెచ్చించుటకయి రాష్ట్రానికి కేంద్రం నుండి రు 80 లక్షల గ్రాంటుకావాలి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులవల్ల్యా పెద్ద లోటు ఏర్పడి కాను చేర్చవలసిన 50 శాతము డబ్బుగూడా ఇచ్చే స్థితిలో లేనందున కేంద్రాన్నే సబ్సిడిరూపంలో మొత్తం రు 130 లక్షల ఇవ్వవలసినదిగా ప్రభుత్వం కోరినది వచ్చే ఐదు సంవత్సరాలలోగా రాష్ట్రానికి గల సాధనసంపత్తి వివిధ ప్రాజెక్టులవల్ల రెవెన్యూను పెంచుకొని ఈభారాన్ని నిర్వహింపవచ్చును కేంద్ర విద్యా మంత్రాంగ డిప్యూటిమంత్రి శ్రీ మాలికి యీ విషయం నివేదింపబడగా వారు పరిశీలించుటకు హామీఇచ్చారని శ్రీ పట్టాభి రామారావుగారు తెలిపారు

50 వేల ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలల యొక్క 230 మంది ఉపాధ్యాయులు తమ పాఠశాలలందు 25 గురు విద్యార్థుల సంఖ్యను పరిపోషింపలేకపోతుండటట్టి ఉద్యోగాల నుండి తొలగింపబడే పరిస్థితి ఏర్పడినదని వీరి పరిస్థితిని ఎలా చక్కబెట్టాలో తోచడంలేదని అన్నారు వీరు తమ పాఠశాలకు 25 గురు విద్యార్థుల ఆకర్షింపలేకపోతున్నారంటే వారు పిల్లల తల్లిదండ్రుల విశ్వాసాన్ని పొందలేక పోతున్నారన్నమాట అంత కన్నా తక్కువ విద్యార్థులుగల పాఠశాలలు నడుపడం ఆర్థికభారంతో కూడినదనని ఈ సమస్యపై ఆందోళన లేవదీయడం ప్రయోజనకరంకాదు

అఖిల భారత ప్రాథమిక ఉపాధ్యాయుల ఫెడరేషన్ ఉపాధ్యక్షులు వి. శేషయ్య తెలంగాణా ఉపాధ్యాయుల వేతనాల స్కేళ్లు తగ్గించగూడదని చేసిన వాదనను ప్రస్తావిస్తూ విద్యా మంత్రి నేడు శాసనమండలి రెండు ప్రాంతాల ఉపాధ్యాయుల వేతనాలు ఒకేస్థాయిలోనికి తేవడం తప్పనిసరి అన్నారు అయితే ఇది ఒక్క విద్యాశాఖకు సంబంధించిన సమస్యకాదు అన్నిశాఖల విషయము ఇంతేను

ఈసమస్యా పరిష్కారంలో కొందరికి యిబ్బందిలేక నష్టం కలుగవచ్చును ప్రభుత్వం దానికి ఏమీ చేయలేదు ఈ సందర్భంలో ప్రభుత్వ ఆర్థికస్తోమత ఇతర అంశాలు దృష్టిలోనికి తీసుకొనబడవలెను

ప్రాంతీయ భాషా పరీక్షలలో ఉత్తీర్ణులుకాని తొలగింపబడిన ఉపాధ్యాయులగూర్చి వీరికి పరీక్షలలో నెగ్గడానికి పది అవకాశాలు ఇవ్వబడినవని ఇంతకన్నా ప్రభుత్వం ఉదారమైన విధంగా వ్యవహరించలేనివారు వేరే ఉద్యోగాలు చూచుకోవచ్చునని అన్నారు ప్రభుత్వం ఈ సందర్భంలో ఏమైనా సహాయం చేయగలదా? వేరే శాఖలలో వారికి ఉద్యోగాలు మాచి పెట్టగలదా? అన్న ప్రశ్నకు అట్టిఅవకాశంలేదని వారే మార్గాలు అన్వేషించుకోవాలని సూచించారు

దేశంలో ఇంజనీరింగ్ డిగ్రీకోర్సులకై కేంద్ర ప్రభుత్వం సెలక్టుచేసిన నాలుగు కేంద్రాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఒకటి ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలోనట్లు హెచ్చింపుకై కేంద్రం రు 3 6 లక్షలమంజూరు చేసినది కళాశాల సీట్లు గూడా 100 నుండి 230 కి పెంచబడినవి ఉపాధ్యాయ బృందం ఇతర సామాగ్రి మున్నగునవి లభ్యంఅయినచో ఈసంవత్సరం ఆ నూటాముప్పది సీట్లు ఏర్పరచబడగలవు అనంతపురం వాళ్లేరు, కాకినాడలలోని ఇంజనీరింగ్ కళాశాలలందు ఈసంవత్సరం ఒక్కొక్కదానిలో 70 సీట్లు పెంచబడినవి

కొత్తగా ఏర్పరచబడిన అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తును ఈరంగములో ఏకైక సంస్థగా ప్రభుత్వం గుర్తించాలన్న ప్రతిపాదనపై విద్యామంత్రి ఇట్టి సంస్థ తెలంగాణా కళాశాలలో ఏర్పడి చాలాకాలంనుండి ఈ రంగంలో పనిచేస్తున్నదని ప్రభుత్వం ఒక దానిపట్ల నిచక్షణను చూపలేదని అన్నారు ఆంధ్రప్రదేశ్‌కు సంగీత నాటక నృత్య అకాడమీ స్థాపన గూర్చి అఖిలభారత ఎకాడమీ అధ్యక్షునితో సంప్రదించామన్నారు

కడప జిల్లాలో అభివృద్ధి పనులు

స్కూలు భవనముల నిర్మాణానికై రు. 294 వేల వ్యయం

కడప, జూన్ 11

కడప జిల్లాబోర్డు సెకండరీ పాఠశాలల భవనముల నిర్మాణానికై రు, 294 వేలు ఖర్చుచేసినదని ఈ జిల్లా కలక్టర్ సయ్యద్ అహ్మద్ తెలిపారు 1955-56 లో స్థానికాభివృద్ధిజాతీయ విస్తరణ స్కీముక్రింద ఈఖర్చు జరిగినది కడపజిల్లాలో 22 సెకండరీస్కూళ్లున్నాయి ప్రజలు భవనాల నిర్మాణానికి రు 16 వేలు ఇవ్వగా జిల్లాబోర్డు రు 81 వేలను ప్రభుత్వం రు 47 వేలను ఇచ్చినది తొలిపంచవర్ష ప్రణాళికాకాలంలో జిల్లాబోర్డు అభివృద్ధిపనులకు రు 76 వేల ఖర్చు చేసినది లోర్డు మేనే జిమెంట్ క్రింద 807 ఎలిమెంటరీ పాఠశాలలు పనిచేస్తున్నాయి జిల్లాలోని రోడ్ల అభివృద్ధికి రు 185 వేలు ఖర్చుచేయబడినవి

దొంగలపై తిరుగబడి తప్పించుకొన్నవ్యక్తి

అనంతపురం, జూన్ 11

దొంగతనంచేయడానికై ఒకఆతన్ని అయిదుగురు దొంగలు బంధించగా ఆతను తప్పించుకొని తనవద్దగల చిన్న కత్తితో ఆదొంగలలో ఒకతన్ని పొడిచాడు దీనిపై మిగతా దొంగలు రు 120 ని దొంగిలించి పారిపోయినారు

జూన్ 6 వతేదీ సాయంత్రం కృష్ణమ్మా రెడ్డిపల్లెకు చెందిన కె పి నాగప్ప వెళ్లుచుండగా దారికాచి ఈతన్ని పట్టుకొన్నారు ఆతన్ని చెట్టుకుకట్టివేసిచెంతగల రు 120 ని అపహరించారు నాగప్ప కట్లనుండి తప్పించుకొని దొంగలపై తిరుగబడి తనవద్దగల కత్తితో దుండగులలో ఒకరిని పొడిచిబలమైన గాయాన్ని కలుగచేశాడు

ఆంధ్రప్రదేశ్ హోమియోపతిక్ అసోసియేషన్

హైద్రాబాద్, జూన్ 11

ఆంధ్రప్రదేశ్ హోమియో పతిక్ అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ ఎం వి రంగాచార్య హోమియోపతిక్ వైద్యులకు ఒక విజ్ఞప్తిచేస్తూ ఆంధ్రప్రదేశ్ హోమియోపతికు అసోసియేషన్ ఏర్పరచబడి రిజిస్టరుచేయబడినదని సభ్యత్వ ఫారాలు తదితర వివరాలకై తమను హోమియోపతి ప్రాక్టీషనర్లు అభిమానులు తదితరులు కలువవచ్చునని తెలుపుతున్నారు

హరిజన కుటుంబాలకు గృహవసతి

హైద్రాబాదు, జూన్ 11

సికింద్రాబాదు కంటోన్మెంటు, అమ్ముగూడా సమీపంలో జైజవహర్ నగర్‌లో నిర్మింపబడిన రెండుగదుల ఇండ్లలో 200 హరిజన కుటుంబాలు తమ ఆవాసాన్ని కల్పించుకొన్నవి ఈకుటుంబాలు ఈవరకు మిలటరీ ఫాలోవర్ లైన్స్‌లో ఉంటుండేవి

ముషీరాబాదు అగ్గిపెట్టెల సహకార ఫ్యాక్టరీ

హైద్రాబాద్, జూన్ 11

లోకసభ స్పీకర్ అనంతశయనం అయ్యంగార్ ముషీరాబాద్ అగ్గిపెట్టెల పారిశ్రామిక సహకార సొసైటీని నిన్న దర్శించారు ఇందు 250 మంది స్త్రీలు అగ్గిపెట్టెల తయారు చేసి జీవనభృతిని సంపాదించుకొంటున్నారు రెండు నెలలలో ఈ ఫ్యాక్టరీ, 75 వేల విలువగల అగ్గిపెట్టెల ఉత్పత్తి చేసినది.

శిరోజములకు ఉపయోగమైనది.

★ గుల్బహార్ తలనూనె ★

ప్రతి చోట దొరుకును.

తయారు చేయువారు:

గుల్బహార్ కంపెని.

బ్రాంచీలు { మోజంజాహి మార్కెట్, హైద్రాబాద్ ఫోన్ 5076
అఫ్జల్‌గంజ్, హైద్రాబాద్ ఫోన్ 5027,
హన్మకొండ, జిల్లా వరంగల్ (R P)

క్రిందటి 56 నం॥ నుంచి ప్రఖ్యాతిచెంది 1918 ఇన్‌ఫ్లుయెంజా ఎపిడెమిక్ రోజులలో వేలమంది ప్రజలచే ఉపయోగించబడినది

వాడండి.

కార్నిక్ ఆగ్ మిక్స్చర్

ఇన్‌ఫ్లుయెంజా జ్వరము కొరకు మీ కెమిస్టుల నుండి నేడే ఒక సీసా కొనండి

తయారు చేయువారు

కార్నిక్ బ్రదర్స్ - బాంబే 4

నోటీసు

మధిర కాహానిల్ కచ్చేరీలో

దావా నెం॥ 80/56-57 చెందిన

వాది - ముదిగొండ శంకరయ్య

ప్రతివాదులు - (1) మాడపాటి రాఘవయ్య
(2) బొమ్మిశెట్టి గోపయ్య

చెందినట్టి సెక్షన్ (97) క్రింద తేబడిన యీ దావాలో (2) ప్రతివాది బొమ్మిశెట్టి గోపయ్య ది 27-6-1957 న స్వతహాగాని వకీలుద్వారాగాని హాజరై చెప్పుకొనవలెను లేనిచో పరోక్షమున తీర్పుయివ్వబడును

(శ్రీ మజహరుద్దీన్)
కాహసిల్దార్ మధిర

మధిర
8/5-6-1957

గోలకొండ పత్రిక

చందా రేట్లు

సంవత్సరమునకు	రు 27/-
అర్ధ సవంత్సరము	రు 14/-
మూడు నెలలకు	రు 7/-
ఒక పత్రిక వెల	7 నయాపైసలు

మూడు నెలలకు తక్కువ కాలమునకు చందా తీసికొనబడదు

మేనేజరు
గోలకొండ పత్రిక.

14-6-57 గొప్ప విడుదల

హైద్రాబాద్ ప్రేక్షకులకు శుభవార్త!

శ్రీ ధనశాయ్ ఫిల్మ్స్ వారి

బలేబావ

(తెలుగు)

డా॥ జానకి, గిరిజ, జగ్గయ్య, రేలంగి, గుమ్మడి, సి యస్.ఆర్. కుచలకుమారి, చదలవాడ.

సంగీతము. దక్షిణామూర్తి దర్శకత్వం. రమణికాంత్.

ఒకే పర్యాయము

రాయల్ చిత్ర రహత్
హైద్రాబాదు. సికింద్రాబాదు హైద్రాబాదు.
చౌదరి వరంగల్.
Lima. నేషనల్ ఆర్టు పిక్చర్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

జంటనగరములలోని పెద్దలు, పిన్నలు, స్త్రీలు, పత్రికలచే అద్భుతముగా పొగడబడుచున్నది

భరణి వారి

వరుడుకావాలి

(తెలుగు)

తారాగణం

భానుమతి,
జగ్గయ్య,
అమర్ నాథ్,
రమణారెడ్డి,
రాగిణి

సాగర్ హైద్రాబాదు. ప్యారమౌంటు సికింద్రాబాదు.

మరియు మార్కండేయ- వరంగల్

నవయుగ రిలీజ్

Edited Printed & Published by N Narottam Reddy & A Porthe Golkonda Patrika Ltd at the Golkonda Press Hyderabad